News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :40 | ఖమ్మం | ఆదివారం, మార్చి 30, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కొడంగల్ అభివృద్ధికి ఎవరూ హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదు

- చిట్టీ రాసిస్తే చాలు కొడంగల్ వచ్చి పనులు పూర్తి చేస్తానన్న ముఖ్యమంత్రి
- ఒక్క సంతకంతో కొడంగల్‌ను వెతుక్కుంటూ అన్నీ అక్కడకే వస్తాయని వ్యాఖ్య
- ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన రేవంత్ రెడ్డి
- తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి ఉగాది శుభాకాంక్షలు



కొడంగల్ అభివృద్ధి కోసం ఎవరూ హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదని, ఒక లేఖ రాసిస్తే తానే స్వయంగా కొడంగల్‌కు వచ్చి పనులన్నీ పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌ను వెతుక్కుంటూ అన్నీ అక్కడికే వస్తాయని ఆయన హామీ ఇచ్చారు. కొడంగల్ ప్రజలు వెళ్లి ఎవరినో, ఏదో అడగాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఈరోజు తన కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గ కేంద్రంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనకు పాలించే శక్తిని ప్రసాదించింది కొడంగల్ ప్రజలే అని అన్నారు. కొందరికి అధికారం కోల్పోయినందుకు దుఃఖం ఉండవచ్చుని, అలాంటి వారిని పట్టించుకోవద్దని వ్యాఖ్యానించారు. ముస్లిం సామాజిక వర్గానికి ఎక్కువ అవకాశాలు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీయే అని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తన కొడంగల్ పర్యటనలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.

**రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది రోజున సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కొత్త సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.





## ఒవైసీ లాంటి వాళ్లు 100 మంది వచ్చినా ఆ బిల్లు ఆగదు

- త్వరలో వక్ఫ్ బోర్డు సవరమ బిల్లు ఆమోదం పొందుతుందన్న బండి సంజయ్
- ముస్లిం సమాజం, మేధావులు ఈ బిల్లుకు మద్దతు తెలుపుతున్నారని వెల్లడి
- ఈ బిల్లును మతం కోణంలో చూడవద్దని విజ్ఞప్తి



## బంజారాహిల్స్ లో రోడ్డుపై తుపాకీతో హల్ చల్

- బంజారాహిల్స్ లో రోడ్డుపై తుపాకీతో యువకుల హాల్ చల్
- యువకుల హంగామా వీడియో సోషల్ మీడియాలో వైరల్
- సుమోటాగా కేసు నమోదు చేసి విచారణ చేసిన పోలీసులు
- ప్రధాన నిందితుడు అఫ్సర్ అరెస్టు .. జీపు స్వాధీనం








# కొత్త జీవితానికి నాంది...ఉగాది

- మొదటి పేజి తరువాయి

వసంత కాలంలో వచ్చే ఉగాదిని యుగాది అని కూడా అంటారు. అంటే కొత్త యుగానికి ఆరంభం అని అర్థం. చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం ఈ సారి ఉగాది మార్చి 30వ తేదీన జరుపుకోనున్నారు. ఈ సారి తెలుగు వారు శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అడుగుపెడుతున్నారు. ఈ రోజున తెలుగువారంతా వేకువజామునే నిద్రలేచి ఇళ్లు, వాకిళు శుభ్రపరచుకుంటారు. ఇంటిల్లిపాదీ తలస్నానం చేసి కొత్త బట్టలను ధరిస్తారు. ప్రతి తెలుగు లోగిలి మామిడి తోరణాలతో వెలిగిపోతూ ఉంటుంది. ఇష్టదేవతలకు పూజల చేసి రకరకాల పిండివంటకాలు చేసుకుని ఉగాది పండగనాడు తెలుగువారు ఉల్లాసంగా, సంతోషంగా గడుపుతారు. ముఖ్యంగా ఉగాది పచ్చడి తినకుండా, కొత్త ఏడాదిలో తమ భావి జీవితం ఎలా ఉంటుందో చెప్పే పంచాంగా శ్రవణం వినకుండా ఈ పండగ పూర్తి కానే కాదు.

**ఉగాది ఎలా జరుపుకోవాలి?**

ఉగాది పచ్చడిలోని షడ్రుచులు (ఆరు రుచులు) జీవితంలో ఎదురయ్యే వివిధ అనుభవాలకు సంకేతాలు. కొత్త ఏడాదిలో అడుగుపెట్టిన తర్వాత మంచి, చెడు ఇలా ప్రతి అనుభవాన్ని సమానంగా స్వీకరిస్తూ ముందుకెళ్లాలనేదే ఉగాది పచ్చడి తినడం వెనక ఉన్న పరమార్థం.

ఉగాది పచ్చడిని తప్పకుండా కుటుంబసభ్యులతో కలిసి తినాలని పురాణాలు చెబుతున్నాయి. మామిడికాయ, చింతపండు, బెల్లం, వేపపువ్వు, ఉప్పు, కారం కలిపి ఉగాది పచ్చడిని తయారుచేస్తారు.

బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించిన రోజునే కొత్త పనులు మొదలుపెడితే శుభం చేకూరుతుందని ప్రజల విశ్వాసం. యుగానికి నాంది పలికిన ఈ రోజునే శ్రీ మహావిష్ణువు మత్స్యావతారమెత్తి వేదాలను సోమకుడి నుంచి రక్షించి బ్రహ్మదేవుడికి ఇచ్చారని పురాణాలు చెబుతున్నాయి.

ఉగాది రోజున కుటుంబసమేతంగా పంచాంగ శ్రవణం వినడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సారి తెలుగువారు అడుగుపెడుతున్న

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం విశ్వానికి సంబంధించినది. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ఈ సంవత్సరం అన్ని రంగాల వారికి శుభసూచకం. కరవు కాటకాలు లేకుండా ప్రతి ఒక్కరూ భోగభాగ్యాలతో తులతూగుతారని, పంటలు బాగా పండేలా వాతావరణం అనుకూలిస్తుందని పంచాంగ నిపుణులు భావిస్తున్నారు.

**6 రుచులు... 6 ఆరోగ్య లాభాలు**

ఉగాది పచ్చడిని సేవించే ఆచారం శాలివాహన శకారంభం నుంచి మొదలైనట్లుగా చరిత్రకారులు చెబుతారు. సంప్రదాయ పద్ధతిలో ఉగాది పచ్చడిని కొత్త మట్టికుండలో తయారు చేస్తారు. ఉగాది పచ్చడిలో వేపపూత, మామిడి పిందెలు, చింతపండు, ఉప్పు, మిరియాల పొడి, బెల్లం, అరటిపండు ముక్కలు ఉపయోగిస్తారు. వీటి వల్ల ఉగాది పచ్చడి ఆరురుచుల సమ్మేళనంగా తయారవుతుంది. ఉగాది పచ్చడిలో ఉపయోగించే పదార్థాలు, వాటి ఆరోగ్య ప్రయోజనాల గురించి తెలుసుకుందాం....

**బెల్లం, అరటి పండ్లు - తీపి**

బెల్లం తీపిగా ఉంటుంది. ఎండ వేడిమి వల్ల కలిగే అలసటను పోగొట్టి, తక్షణ శక్తినిస్తుంది. బెల్లాన్ని అరటిపండుతో కలిపి తీసుకోవడం శ్రేష్ఠమని ఆయుర్వేదం చెబుతోంది. అరటిపండులో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. అధిక రక్తపోటు, మూత్రపిండాల సమస్యలను అరటిపండు నిరోధిస్తుంది.

**చింతపండు - పులుపు**

ఉగాది పచ్చడి తయారీకి పాత చింతపండు ఉపయోగించడం మంచిది. పాత చింతపండు ఉష్ణాన్ని, వాత దోషాలను తగ్గిస్తుంది. బడలికను పోగొడుతుంది. జఠరశక్తిని పెంచుతుంది. మూత్రవిసర్జన సజావుగా సాగేందుకు దోహదపడుతుంది. వేసవిలో చింతపండు రసం తీసుకోవడం వల్ల ఉష్ణదోషాలు తగ్గుతాయని ఆయుర్వేదం చెబుతోంది.

**ఉప్పు**

రుచులకు రారాజులాంటిది ఉప్పు. ఉప్పులేని పప్పులు, కూరలు, పచ్చళ్లు రుచించవు. ఆహారంలో అనునిత్యం ఉపయోగించే ఉప్పు త్రిదోషాలను%-% అంటే, వాత పిత్త కఫ దోషాలు మూడింటినీ పోగొడుతుందని ఆయుర్వేదం చెబుతోంది. అయితే, ఉప్పును మోతాదులోనే వాడాలి.

**మామిడి పిందెలు - వగరు**

మామిడి కాయలు ముదిరితే పులుపుగా ఉంటాయి గాని, పిందెలు వగరుగా ఉంటాయి. మామిడి పిందెల వగరుదనం లేకుంటే, ఉగాది పచ్చడికి పరిపూర్ణత రాదు. మామిడి పిందెలలో విటమిన్%-%సి పుష్కలంగా ఉంటుంది. మామిడి పిందెలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శరీరంలోని త్రిదోషాలను హరించి, శక్తిని కలిగిస్తాయని ఆయుర్వేదం చెబుతోంది.

**వేపపూలు - చేదు**

వసంతారంభంలో వేపపూలను తినే ఆచారం దాదాపు అన్నిప్రాంతాల్లోనూ ఉంది. దీనిని 'నింబకుసుమ భక్షణం' అంటారు. షడ్రసోపేతమైన ఉగాది పచ్చడిలో వేపపూలను ఉపయోగించడం మన తెలుగువాళ్లకే చెల్లింది. వేపపూలు కఫదోషాన్ని, క్రిమిదోషాలను పోగొడతాయి. జీర్ణకోశ సమస్యలను నివారిస్తాయి.

**మిరియాల పొడి - కారం**

మిరియాలను నేరుగాను, పొడిగాను వంటకాల్లో తరచుగా వినియోగిస్తూనే ఉంటాం. మిరియాలు రుచికి కారంగా ఉన్నా, శరీరానికి చాలా మేలు చేస్తాయి. మిరియాలు కఫదోషాన్ని, విష దోషాలను హరిస్తాయి. చర్మవ్యాధులను అరికట్టడమే కాకుండా, జీర్ణశక్తిని, శరీరంలోని జీవక్రియలను పెంచుతాయి. అందుకే సంప్రదాయ ఆయుర్వేద ఔషధాల్లో మిరియాలను విరివిగా ఉపయోగిస్తారు.

# సంక్షేమ సారథి ఎన్టీఆర్... అభివృద్ధి ప్రదాత చంద్రన్న

పసుపు జెండా మనకు ఎమోషన్... 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూశాం. మరెన్నో సంక్షోభాలు ఎదుర్కొన్నాం. ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన పసుపు జెండా దించని కేడర్ మనకు మాత్రమే సొంతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో జరిగిన సభలో లోకేశ్ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం, మొదటి గెలుపు ఒక చరిత్ర. రాజకీయాల్లో రికార్డులు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలన్నా అది మనకే సాధ్యం. మూడు అక్షరాలు తెలుగు వారి ఆత్మగౌరవం కోసం తొడకొట్టాయి. ఆ మూడు అక్షరాలే తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారాయి. అవి మూడు అక్షరాలు కాదు ఒక ప్రభంజనం... ఆ ప్రభంజనం పేరే ఎన్టీఆర్.

**కరుడుగట్టిన పసుపు సైన్యమే మన బలం..**

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు 43 ఏళ్ల క్రితం తెలుగుదేశం పార్టీకి పునాది వేశారు. ఆ ముహూర్తబలం గొప్పది.. పునాది గట్టిది. పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగువాడి సత్తా ఏంటో ఢిల్లీకి తెలిసేలా చేసిన దమ్మున్న నాయకుడు అన్న ఎన్టీఆర్. 43 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నాం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టీడీపీ, జై చంద్రబాబు అంటూ ప్రాణాలొదిలిన చంద్రయ్య లాంటి కరుడుగట్టిన కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థులు కత్తులతో దాడి చేసి రక్తమోడుతున్నా పోలింగ్ బూత్ నుంచి కదలని మంజుల లాంటి కార్యకర్తలు మన దమ్ము. 43 ఏళుగా పార్టీకి, పసుపు జెండాకు కాపలా కాస్తున్న పసుపు సైన్యానికి నా పాదాభివందనం.

**తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటిన ఎన్టీఆర్..**

సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు అనే సిద్ధాంతంతో అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటివరకూ ఎన్నికష్టాలు ఎదురైనా అదే స్ఫూర్తితో పనిచేస్తున్నాం. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్... దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన పేదల పెన్నిధి చంద్రన్న. తెలుగువారి ఆత్మగౌరవం ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్... తెలుగువారిని ప్రపంచపటంలో పెట్టింది చంద్రన్న. రూ.2 లకే కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు, మహిళలకు ఆస్తిహక్కు, వృద్ధాప్య పింఛను లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశానికి పరిచయం చేసింది టీడీపీ. చదువుకున్న యువతకు సీట్లు ఇచ్చింది టీడీపీ. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది టీడీపీ. బీసీలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది టీడీపీ. కుల వివక్ష లేకుండా చేసింది టీడీపీ అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

**మనకు గల్లీ తెలుసు... ఢిల్లీ తెలుసు!**

మనకి గల్లీ రాజకీయాలు తెలుసు-ఢిల్లీ రాజకీయాలు తెలుసు. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినా ఎప్పుడూ స్వార్ధానికి వాడుకోలేదు. రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యం అని చెప్పిన ఏకైక పార్టీ టీడీపీ. అబ్దుల్ కలాం గారిని రాష్ట్రపతి చేయడంలో మన కృషి ఉంది. జీఎంసీ బాలయోగి గారిని పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్ చేసింది మనమే. అంబేద్కర్ గారికి భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించాం. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్ ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాం. తెలుగుదేశం జెండా పీకేస్తాం అని ఎంతో మంది వచ్చారు. అలాంటి వారు అడ్రస్ లేకుండా పోయారని నారా లోకేశ్ అన్నారు.

**అరాచకానికి ఎదురొడ్డాం... ప్యాలెస్‌లు బద్దలుకొట్టాం..**

2019 వరకూ మనం చూసిన రాజకీయం వేరు, 2019 నుంచి 2024 వరకూ మనం చూసిన రాజకీయం వేరు. అయిదేళ్ల గతంలో ఎన్నడూ చూడని అరాచక పాలనను మనం ఎదుర్కొన్నాం. మన దేవాలయంపై దాడి చేస్తే వెన్నుచూపకుండా ఎదురునిలబడ్డాం. మన అధినేత ఇంటికి తాళ్లు కడితే తాళ్లు తెంచుకొని పోరాడాం. క్లైమోర్ మైన్లకే భయపడని బ్లడ్ మనది. కామిడీ పీసులకు భయపడతామా? నలుగురు ఎమ్మెల్యేలను లాక్కొని ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తాం అన్నవారికి ప్రతిపక్ష హోదా లేకుండా ఇంటికి పంపాం. ప్యాలెస్ లు బద్దలు కొట్టాం. 2024 ఎన్నికల్లో మన స్ట్రయిక్ రేట్ 94 శాతం. 58 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్ చేశాం. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 65 శాతం ఓట్ షేర్ సాధించాం. ప్రజలు ప్రజా ప్రభుత్వం కావాలని కోరుకున్నారు. వారి ఆకాంక్ష మేరకే ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని లోకేశ్ తెలిపారు.

**పేదరికం లేని సమాజమే టీడీపీ లక్ష్యం..**

పేదరికం లేని సమాజమే తెలుగుదేశం పార్టీ లక్ష్యం. రూ.200 పెన్షను రెండు వేలు చేసింది మనమే. ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తుంది మనమే. దివ్యాంగులకు రూ.6వేలు, పూర్తిగా మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో అత్యధిక పెన్షన్ ఇస్తుంది మనమే. దీపం పథకం కింద ఉచితంగా సుమారుగా కోటి సిలిండర్లు అందజేశాం. 16,347 పోస్టులతో త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే మ్యానిఫెస్టోలో ఇచ్చిన 177 హామీల్లో పూర్తి స్థాయిలో అమలు చేసినవి 55, పాక్షికంగా అమలు చేసినవి 49 అంటే దాదాపు సగానికి పైగా హామీలు అమలయ్యాయి. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారులకు రూ. 20 వేలు ఆర్థిక సాయం చేస్తాం. త్వరలోనే పీ4 కార్యక్రమం కూడా ప్రారంభం కాబోతుందని మంత్రి లోకేశ్ చెప్పారు.

**కార్యకర్తలకు తగిన గుర్తింపును ఇస్తాం..**

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. ఈ మాట నేను ఊరికే అనడం లేదు. దేశంలో కార్యకర్తలకు గౌరవం ఇచ్చే ఒకే ఒక్క పార్టీ టీడీపీ. మంచి చేస్తే మెచ్చుకుంటారు. తప్పు చేస్తే తాట తీస్తారు. కోటి సభ్యత్వాలు అనేది ఒక ప్రాంతీయ పార్టీకి అసాధ్యమైన రికార్డు. దాన్ని మనం సాధించాం. కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు నమోదు చేశాం. ఏపీలో 1 కోటి 53 వేల 551 సభ్యత్వాలు, తెలంగాణాలో 1,78,041 సభ్యత్వాలు... రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మొత్తం 1 కోటి 2 లక్షల 35 వేల 857 సభ్యత్వాలు నమోదయ్యాయి. ప్రమాద బీమా రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాం. కార్యకర్తల సంక్షేమం కోసం ఇప్పటివరకు సుమారు రూ.140 కోట్లు ఖర్చు చేసింది టీడీపీ. కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇస్తాం. 2004లో ఫ్యాక్షన్ గొడవల్లో చనిపోయిన కార్యకర్తల పిల్లలను చదివించి ఉద్యోగాలు వచ్చేవరకు నిలబడింది చంద్రబాబు. పాదయాత్రలో ఫ్యాక్షన్ బాధిత కుటుంబాలను కలిశా. ప్రస్తుతం వారు వివిధ కంపెనీల్లో ఉన్నతస్థాయికి చేరారు. దేశ చరిత్రలో ఏ పార్టీలో అది జరగలేదు. అలాంటి నాయకుడు అధ్యక్షుడిగా ఉండటం మన అదృష్టం.

**పనిచేసే వారికి ప్రమోషన్ ఇస్తా..**

కార్యకర్తల కోసం నేను బయట ఎంత పోరాడతానో పార్టీలో కూడా అంతే పోరాడతాను. నా లక్ష్యం ఒక్కటే పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు, నాయకులను గుర్తించడమే. గ్రామ స్థాయి నాయకుడు రాష్ట్ర స్థాయి నాయకుడిగా ఎదగాలి అనేది నా కోరిక. పార్టీ ముందు ఒక ప్రతిపాదన ఉంచాను. రెండు టర్మ్‌లు ఒక పదవి చేసిన తరువాత పైకి అయినా వెళ్లాలి లేదా ఒక టర్మ్ గ్యాప్ అయినా తీసుకోవాలి. ఇది జరిగితే పార్టీలో కదలిక వస్తుంది. జాతీయ ప్రధాన కార్యదర్శిగా 4వసారి పనిచేస్తున్నా. పార్టీలో ప్రక్షాళన నాతోనే మొదలు పెట్టండి. యువకులకు రాజకీయాల్లోకి రావాలనే కోరిక వస్తుంది. నా స్టయిల్ ఒక్కటే... సీనియర్లను గౌరవిస్తా... పనిచేసే జూనియర్లకు ప్రమోషన్ ఇస్తా. పార్టీ మరో నలభై ఏళ్లు బ్రతకాలి అంటే కొత్త రక్తం ఎక్కించాలి. దానికి అందరి సహకారం కావాలి. పనిచేసిన వారికే పదవి అనేది నా విధానం. నాయకుల చుట్టూ కాదు ప్రజల చుట్టూ తిరిగే వారికే పదవులు ఇస్తాం. పార్టీలో పూర్తి స్థాయి ప్రక్షాళన చేస్తాం. త్వరలోనే అన్ని నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తున్నామని లోకేశ్ తెలిపారు.

**రెడ్ బుక్ పేరు చెబితే కొందరికి గుండెపోటు..**

ఇక ఎక్కడికి వెళ్లినా అందరూ రెడ్ బుక్, రెడ్ బుక్ అంటున్నారు. రెడ్ బుక్ గురించి నేను మాట్లాడాల్సిన అవసరం లేదు. రెడ్ బుక్ పేరు చెప్పగానే కొంతమందికి గుండెపోటు వస్తుంది. కొంతమంది బాత్ రూంలో జారిపడి చేతులు విరగ్గొట్టుకుంటున్నారు. అర్థం అయ్యిందా రాజా. అధికారంలో ఉన్నాం అని గర్వం వద్దు, ఇగో వద్దు. అందరం కలిసి ప్రజల కోసం పనిచేద్దాం. ప్రజల ఆశీస్సులు ఉంటేనే మనం ఉంటామన్న విషయాన్ని కార్యకర్తలు గుర్తు పెట్టుకోవాలి. ప్రజల మనసు గెలిచేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు నిరంతరం శ్రమించాలని యువనేత నారా లోకేశ్ పేర్కొన్నారు.

# ఒవైసీ లాంటి వాళ్లు 100 మంది వచ్చినా ఆ బిల్లు ఆగదు

ఒవైసీ వంటి వారు వంద మంది వచ్చినా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఆపలేరని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఒవైసీ తాత వచ్చినా ఈ బిల్లు ఆగదని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని ముస్లిం సమాజం, మేధావులు వక్ఫ్ బోర్డు బిల్లుకు మద్దతు తెలుపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక్క ఒవైసీ వస్తే బిల్లు ఆగుతుందా అని ఆయన ప్రశ్నించారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు తీసుకువస్తామని చెప్పినప్పుడు తనకు కరీంనగర్‌లోని పేదవాడు గుర్తుకు వచ్చాడని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా కోర్టు కాంప్లెక్సులోని న్యాయవాదుల డిజిటల్ లైబ్రరీ కోసం కేంద్ర సహాయ మంత్రి రూ. 15 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఆయనను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ, వక్ఫ్ బోర్డు బిల్లుపై మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. అతి త్వరలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం పొందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. బిల్లును మతపరమైన కోణంలో చూడటం సరికాదని బండి సంజయ్ అన్నారు. దేశం కోసం, ప్రజల కోసం మోదీ ప్రభుత్వం మరిన్ని కఠినమైన నిర్ణయాలు తీసుకునేందుకు వెనుకాడబోదని స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు పేరుతో పేదలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తనకు తెలుసని అన్నారు.కరీంనగర్‌లో ఒక పేద వ్యక్తి ఇల్లు నిర్మించుకుంటే, అది వక్ఫ్ బోర్డు స్థలమని చెప్పి అధికారులు అనుమతులు రద్దు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వ్యక్తి తాత ముత్తాతలు కూడా అదే ఇంట్లో నివసించారని తెలిపారు. ఈ బిల్లుకు మతం రంగు పులిమి కొందరు కుహనా లౌకికవాదులు, ఒవైసీ అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు.

ప్రజల కోసం తాను ఎన్నో పోరాటాలు చేశానని, ఆ సందర్భాలలో తాను జైలుకు వెళితే న్యాయవాదులు తనను బయటకు తీసుకువచ్చారని బండి సంజయ్ అన్నారు. కోర్టు ముందు చెట్లు తొలగించినందుకు, పాకిస్థాన్-భారత్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా పాకిస్థాన్ జెండాలు పట్టుకున్న వారిపై పోరాడిన సమయంలోనూ తాను జైలుకు వెళ్ళానని ఆయన గుర్తు చేశారు.

## తెలంగాణలో రికార్డు స్థాయిలో ఆస్తి పన్ను వసూళ్లు

- మొదటి పేజి తరువాయి

మున్సిపాలిటీల్లో కలిపి ఇప్పటి వరకు రూ. 1,010 కోట్ల మేర ఆస్తి పన్ను వసూలైనట్లు పురపాలక శాఖ వెల్లడించింది. మార్చి 31 నాటికి ఆస్తి ప న్ను బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించిన వారికి ఓటీఎస్ వర్తిస్తుం దని పురపాలక శాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మార్చి 30, 31 తేదీల్లో సెల వు దినాలు అయినప్పటికీ ప్రజలు ఆస్తి పన్ను చెల్లించవచ్చని తెలిపింది.

## చిన్న జ్వరానికే గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి శోచనీయం

చిన్న జ్వరానికి గురుకుల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయే దుస్థితి రావడం శోచనీయమని, కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాల నిర్వహణ వైఫల్యానికి ఇదో నిదర్శనమని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం నల్లవాగు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి నిఖిల్ మరణం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో వారి కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. 83 మంది గురుకుల విద్యార్థులు మరణిస్తే కనీస దిద్దుబాటు చర్యలు చేపట్టని కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి, ఈ మరణం మరొక ఉదాహరణ అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక గురుకులంలో 400 మంది విద్యార్థులనే సమర్థవంతంగా చూసుకోలేని ప్రభుత్వం, 2,000 మంది ఉండే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్వహణను ఎలా చేయగలదని ప్ర శ్నించారు. గురుకులాల్లో చదువుతున్న దళిత, బహుజన విద్యార్థుల ప్రా ణాలను రక్షించే చర్యలు చేపట్టాలని, మరణించిన విద్యార్థి నిఖిల్ కుటుంబానికి రూ. 15 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ మెట్రో వేళల్లో మార్పులు

:హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చోటు చేసుకున్నాయని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలియజేశారు. ప్రస్తుతం రాత్రి 11 గంటల వరకు నడుస్తున్న మెట్రో రైలు సేవలు, ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాత్రి 11.45 గంటల వరకు అందుబాటులో ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ మారిన వేళలు సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే అమల్లో ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. టెర్మినల్ స్టేషన్ల నుంచి ఆదివారం మొదటి రైలు ఉదయం 7 గంటలకు ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.మరోవైపు, 2024 ఏప్రిల్ లో ప్రారంభమైన సూపర్ సేవర్ హాలీడే ఆఫర్ మరియు ఆఫ్ పీక్ వేళల్లో స్మార్ట్ కార్డులపై ఇచ్చే తగ్గింపు మార్చి 31వ తేదీతో ముగియనుంది. ఈ ఆఫర్ ద్వారా 20 ట్రిప్పులకు డబ్బులు చెల్లించి 30 ట్రిప్పులు ప్రయాణించే అవకాశాన్ని కల్పించారు. ఈ నేపథ్యంలో, ఈ ఆఫర్‌ను మరో ఏడాది పాటు పొడిగిస్తూ హైదరాబాద్ మెట్రో నిర్ణయం తీసుకుంది.

### కేంద్ర మంత్రి నిర్మలతో భేటీ: రూ.259 కోట్ల అదనపు నిధులకు రాష్ట్ర మంత్రి సత్యకుమార్ వినతి

జాతీయ ఆరోగ్య మిషన్, ఇతర పథకాల కింద రాష్ట్రానికి అదనంగా రూ.259 కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. ఢిల్లీలో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో శుక్రవారం ఆయన సమావేశమై ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్నందున కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద పునఃకేటాయింపులు జరిపే తరుణంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ ప్రతిపాదనను కేంద్రం ముందుకు తీసుకువచ్చారు. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ రూ.800 కోట్ల మేర పునఃకేటాయింపుల కింద అదనపు నిధులను కోరింది. వీటిలో ఎన్‌హెచ్ఎం కింద రాష్ట్రానికి రూ.109 కోట్లు విడుదల చేయాలని కేంద్ర వైద్య, ఆర్థిక శాఖ మంత్రులను కోరారు.

పర్ఫార్మెన్స్ ఇన్సెంటివ్ కింద రాష్ట్రానికి మరో రూ.150 కోట్లు విడుదల చేయాలని కూడా విజ్ఞప్తి చేశారు. కేంద్ర టూరిజం, న్యాయ, అణుశక్తి శాఖ మంత్రులతో కూడా మంత్రి సత్యకుమార్ సమావేశమయ్యారు. రాష్ట్రానికి చెందిన పలు విషయాలపై వారితో చర్చించారు. రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి, క్యాన్సర్ చికిత్సల విషయంలో అదనపు కేంద్ర సాయాన్ని మంత్రి సత్యకుమార్ కోరారు.

## బంజారాహిల్స్ లో రోడ్డుపై తుపాకీతో హల్ చల్

అర్ధరాత్రి వేళ ఓపెన్ టాప్ జీపులో తుపాకీతో హల్ చల్ చేసిన యువకులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. కొందరు యువకులు ఓపెన్ టాప్ జీపుపై ప్రయాణిస్తూ హంగామా సృష్టించారు. జీపు డ్యాష్‌బోర్డుపై తుపాకీ ఉంచి హల్ చల్ చేయడంతో పాటు, ఓ యువకుడు తన చేతిలో తుపాకీ పట్టుకుని గాల్లోకి ఊపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఆ యువకులే స్వయంగా చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఈ ఘటన నగర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. సోషల్ మీడియాలో వీడియోను చూసిన బంజారాహిల్స్ పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. సదరు ఆకతాయిలపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు అఫ్సర్ అనే యువకుడిని గుర్తించిన పోలీసులు, అతన్ని అదుపులోకి తీసుకున్నారు. అలాగే, వారు ఉపయోగించిన జీపును స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఆ యువకుడితో పాటు పాల్గొన్న వారిని అరెస్టు చేసే అవకాశం ఉంది.ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నామని, ప్రజల భద్రతకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను ఉపేక్షించేది లేదని పోలీసులు హెచ్చరించారు. నగరంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## నోయిడాలో అంతర్జాతీయ పోర్నోగ్రఫీ రాకెట్ గుట్టురట్టు

- మొదటి పేజి తరువాయి

లిమిటెడ్‌తో సంబంధం కలిగి ఉన్నట్లు సమాచారం. ఈ సంస్థ ఎక్స్ హామ్‌స్టర్, స్ట్రిప్‌చాట్ వంటి ప్రసిద్ధ శృంగార వెబ్‌సైట్‌లను నిర్వహిస్తోంది.

బ్యాంక్ లావాదేవీలలో తప్పుడు సమాచారం ద్వారా ప్రకటనలు, మార్కెట్ పరిశోధనల కోసం చెల్లింపులని చూపిస్తూ నిందితులు విదేశీ కంపెనీలకు నిధులను బదిలీ చేశారు. గతంలో ఉజ్జ్వల్ కిషోర్ రష్యాలో కూడా ఇలాంటి రాకెట్‌లో పాల్గొన్నట్లు ఈడీ విచారణలో తేలింది. ఆ తర్వాత అతను భారతదేశానికి వచ్చి తన భార్యతో కలిసి ఈ కార్యకలాపాలను ప్రారంభించాడు.ఈ జంట ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి మోడళ్లను నియమించుకున్నారు. '%వవ్షొష్ఘశీ ఎశీ షశీవ%' పేరుతో ఒక పేజీని సృష్టించి, ఆకర్షణీయమైన జీతాలు ఇస్తామని ప్రకటనలు ఇచ్చారు. ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతానికి చెందిన చాలా మంది మహిళలు ఈ ప్రకటనల ద్వారా ఆకర్షితులయ్యారు. ఆడిషన్ల కోసం నోయిడాలోని వారి ఫ్లాట్‌కు చేరుకున్న తర్వాత, వారిని పోర్న్ చిత్రాల్లో నటించాలని ప్రతిపాదిస్తారు. నెలకు రూ. 1 నుండి రూ.2 లక్షల వరకు సంపాదన ఉంటుందని ఆశ చూపుతారు.ఈడీ దాడుల్లో ఈ ఫ్లాట్‌లో ఒక ప్రొఫెషనల్ వెబ్‌క్యామ్ స్టూడియోను కనుగొన్నారు. ఇది ఓన్లీఫ్యాన్స్ వంటి అడల్ట్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌లలో కంటెంట్‌ను ప్రసారం చేయడానికి ఉపయోగించే అత్యాధునిక ప్రసార సౌకర్యాలతో ఏర్పాటు చేశారు. దాడి సమయంలో ముగ్గురు మహిళలు ఆన్‌లైన్‌లో కనెక్ట్ అయి పనిచేస్తూ కనిపించారు. వారి వాంగ్మూలాన్ని ఈడీ నమోదు చేసింది.వినియోగదారులు చేసే చెల్లింపుల ఆధారంగా మోడల్స్ టాస్క్‌లను చేసేవారు. హాఫ్-ఫేస్ షోలు, ఫుల్-ఫేస్ షోలు, ఫుల్ న్యూడిటీ వంటి వివిధ కేటగిరీలు అందుబాటులో ఉన్నాయి. ఈ సేవలను ఉపయోగించడానికి వినియోగదారులు టోకెన్‌లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కేటగిరీని బట్టి ఛార్జీలు మారుతూ ఉంటాయి. ఆదాయంలో 75 శాతం దంపతులు ఉంచుకోగా, 25 శాతం మాత్రమే మోడల్స్‌కు ఇచ్చేవారు.ప్రారంభంలో వినియోగదారుల నుండి క్రిప్టోకరెన్సీల ద్వారా చెల్లింపులు స్వీకరించేవారు. టెక్నియస్ లిమిటెడ్ ద్వారా నెదర్లాండ్స్‌లోని ఒక బ్యాంక్ ఖాతాలో రూ. 7 కోట్లు బదిలీ చేసినట్లు ఈడీ గుర్తించింది. ఈ నిధులను అంతర్జాతీయ డెబిట్ కార్డులను ఉపయోగించి భారతదేశంలో నగదు రూపంలో విత్‌డ్రా చేశారు. ఈ రాకెట్ ద్వారా వేలాది మంది మహిళలను నియమించి ఉండవచ్చని దర్యాప్తు సంస్థ తెలిపింది.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సీతాం రాజు సుధాకర్ మరియు విల్లూరి చేతుల మీదగా పేదలకు చీరలు పంపిణీ



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 29 : విశాఖ దక్షిణ నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముఖ్య అతిధి విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు ఎన్టీఆర్ రాష్ట్ర వైద్య సేవ చైర్మన్ రాజు సీతాం రాజు సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ జెండాను రెపరెపలాడించడ%శీ% జరిగినది 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు వార్డు ప్రెసిడెంట్ బొత్స రామిరెడ్డి మరియు టిడిపి వార్డ్ నాయకులు కలిసి పేదలకు చీరలు పంపిణీ చేయడం జరిగినది వారు మాట్లాడుతూ రాష్ట్రం లో రాజకీయ పరిజ్ఞానం లేని నాడు పేద బడుగు బలహీన వర్గాలకు సరైన గూడు కూడు ఇవ్వాలని తన చైతన్య రథంతో రాజకీయ చైతన్యాన్ని తీసుకు వచ్చిన మహెూన్నత నాయకుడు ఉమ్మడి ఆంధ్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం చేసి నేటికీ 43 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భము గా బీసీలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ బీసీలను పదవులు ఇచ్చి పట్టాభిషేకం చేస్తున్న నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఆయన నాయకత్వంలో మనమంతా రాబోయే రోజుల్లో ఇంకా తెలుగు దేశం పార్టీని బలోపేతం చేయాలని మాట్లాడటం జరిగినది.

## రంజాన్ సందర్భంగా చీరలు పంపిణీ



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 29 : ప్రముఖ సంఘ సేవకులు, యాసిన్ బాబ్జి శ్రీ స్వామి వివేకానంద ఆశ్రమంలో గల ఆశ్రమ వాసులకు రంజాన్ సందర్భంగా చీరలను పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం కూడా రంజాన్ పండుగను పురస్కరించుకొని వివేకానంద ఆశ్రమంలో ఆశ్రమ వాసులకు వస్త్ర దాన%శీ% , అన్నదానం నిర్వహిస్తున్నారు. నిరంతరం పలు సందర్భాలలో సంస్థ సేవా కార్యక్రమంలో సేవలు అందిస్తున్న బాబ్జి కి అప్పారావు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## నొల్లు పోతురాజు స్వామి మృతి వైసిపికి తీరనిలోటు

కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేలు చేయూత నందించిన వాసుపల్లి



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 29 : దక్షిణ నియోజకవర్గం 37వ వార్డు వైసీపీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు నొల్లు పోతురాజు (పోతుస్వామి) అకాల మృతి వైసిపికి తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఇంటికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ నొల్లు పోతు స్వామి కుటుంబాన్ని పరామర్శించారు. తక్షణ సాయం కింద వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ దీర్ఘకాలికంగా వైసిపి లో పనిచేస్తూ, కార్పొరేటర్, ఎంపీ ఎంవివి సత్యనారాయణ గెలుపునకు పోతు స్వామి ప్రముఖ పాత్ర పోషించారన్నారు. వైఎస్ఆర్సిపి అభివృద్ధికి 37వ వార్డు అధ్యక్షుడిగా ఎనలేని కృషి చేశారని కొనియాడారు. వార్డులో ప్రజాదారణ పొందిన మత్స్యకార జాలరి కులానికి చెందిన నొల్లు పోతుస్వామి మృతి బాధాకరమన్నారు. వార్డు ప్రజలతో ఎప్పుడూ మమేకమై జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలు అందించడంలో ఉత్సాహంగా పనిచేసే వారన్నారు. అలాగే తాను నిర్వహించిన ప్రజాదర్బార్లకు వార్డు నుండి ప్రజల సమస్యలు తనవిగా భావించి పరిష్కరించే వరకు వదిలేవాడు కాదని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ఇటువంటి మంచి నాయకులు అరుదుగా ఉంటారని కొనియాడారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వైయస్సార్సీపి అండగా ఉంటుందని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 37వ వార్డ్ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్ చింతకాయ పోతురాజు ( పులి రాజు), వార్ అధ్యక్షులు పీతల వాసు,మైఖేల్ రాజు, మాజీ డైరెక్టర్ దేవిద్రాజు, సౌత్ యువత విభాగం అధ్యక్షులు తాడి రవితేజ, సోషల్ మీడియా అధ్యక్షులు భేవర మహేష్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆకుల యేసు,రామరాజు, వాశెట్టి శ్యాం, దేవా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపిఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- పెద్ద ఎత్తున తరలి వచ్చిన కార్యకర్తలు
- సీనియర్ కార్యకర్తలకు సన్మానం చేసిన టిడిపి పెద్దలు
- తొలుత కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 29 : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్,జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని విశాఖ లోక్ సభ సభ్యులు శ్రీభారత్, భీమిలి శాసనసభ సభ్యులు గంటా శ్రీనివాసరావు ఎగురవేశారు. ఈ సందర్భంగా విశాఖ లోక్ సభ సభ్యులు ఎం భరత్ మాట్లాడుతూ టీడీపీ లో కార్యకర్తలకు గుర్తింపు ఉంటుంది.యువ నాయకులు లోకేష్ నాయకత్వంలో పార్టీ మరెంతో ముందుకు వెళ్తుంది.

టీడీపీ సీనియర్ కార్యకర్తలను యువత ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు

భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని దేశ విదేశాల్లో పండగ వాతావరణంలో జరుపుకుంటున్నారు.

అన్న ఎన్ టి ఆర్ తెలుగువారి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించారని అన్నారు

టీడీపీ పెట్టిన తొమ్మిది నెలలో పార్టీ అధికారంలోకి వచ్చింది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ఎన్ టి ఆర్ ప్రజలలోకి వెళ్లారు అని గుర్తు చేశారు.ఎన్ టి ఆర్ పాలన లో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని పాలన ను ప్రజల వద్దకు తీసుకువెళ్లారు అని అన్నారు

సభ్యత్వాలలో ఒక కోటి మార్క్ దాటి టీడీపీ రికార్డ్ సృష్టించిందని చెప్పారు శాఖ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ టీడీపీ వచ్చిన తరువాత బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని చెప్పారు కార్యకర్తలు ఎమ్మెల్యేలు, మంత్రులు అయింది ఒక్క తెలుగు దేశం పార్టీలోనే అని అన్నారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు దువ్వారపు రామారావు జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్ టిడిపి నాయకులు గొంపా కృష్ణ ఈతలపాక సుజాత రాజమండ్రి నారాయణ, అనసూరి మధుసూధన రావు తమ్మిన విజయ్ కుమార్ లొడగల కృష్ణ, ఊరుకూటి డేవిడ్, కోటా నరేష్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శారదా పీఠాధిపతిపై క్రిమినల్ కేసు పెట్టాలి



- శారదా పీఠంలో అక్రమ నిర్మాణాలపై నోటీసులు ఇచ్చి వారం రోజులు
- మూడు వారాలపాటు గడువు కావాలని కోరిన శారదా పీఠం
- బి.వి.రామ్ కు తెలిపిన తహసీల్దార్ ఆనంద్ కుమార్

సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 29 : తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన బి.వి.రామ్ చట్టం నుంచి తప్పించుకునేందుకే స్వరూపానంద ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణ తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ శారదా పీఠం అధిపతిగా చెప్పుకుంటున్న

స్వరూపానంద సరస్వతి పై క్రిమినల్ కేసు పెట్టాలని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన పెందుర్తి తహసిల్దార్ ఆనంద్ కుమార్ ను శనివారం మధ్యాహ్నం కలుసుకున్నారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మాట్లాడుతూ.. శారదా పీఠంలో కొంత భూమి ఆక్రమణలో ఉన్న కారణంగా సంజాయిషీ ఇవ్వాలని తహసిల్దార్ ఒక వారం క్రితమే నోటీసు జారీ చేశారన్నారు. అయినప్పటికీ పీఠం మేనేజర్ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం విడ్డూరంగా ఉందని పేర్కొనగా.. తహసిల్దార్ ఆనంద్ కుమార్ స్పందించారు. తమకు మూడు వారాల గడువు కావాలని శారదా పీఠం నుంచి విజ్ఞప్తి వచ్చిందన్నారు. అనంతరం బి.వి.రామ్ తీవ్రంగా స్పందించారు. చట్టం నుంచి తప్పించుకునేందుకు శారదా పీఠాధిపతి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో నేపథ్యంలో ఏది ఏమైనప్పటికీ అతడి పై క్రిమినల్ కేసు పెట్టాల్సిందేనని పట్టుపట్టారు. గతంలో వైసిపి అరాచక పరిపాలనలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే అప్పటికప్పుడే కూల్చివేతలు కొనసాగేవని ప్రస్తావించారు. అయితే రాష్ట్రంలో కొనసాగుతున్నది కూటమి ప్రభుత్వం.. మంచి ప్రభుత్వం కాబట్టి వారం ముందుగానే నోటీసులు ఇచ్చింది అన్నారు. శారదా పీఠంలో రెవెన్యూ రికార్డుల ప్రకారం సర్వే నంబరు 90లో మొత్తం 72 సెంట్ల స్థలం ఉండగా అందులో 22 సెంట్లు ఆక్రమణకు గురైందని మీరే ప్రకటించారని పెందుర్తి తాసిల్దార్ ఆనంద్ కుమార్ ను ఉద్దేశించి బి.వి.రామ్ పేర్కొన్నారు. మరో వైపు శారదా పీఠంలో విలువైన ఆస్తులు, డాక్యుమెంట్లు తరలిపోకుండా ఉండేందుకు పోలీసులు తగిన బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలోనే వైయస్ జగన్ ప్రభుత్వం శారదాపీఠం మధ్య జరిగిన అక్రమ కార్యక్రమాలకు సంబంధించి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేయాలని బి.వి.రామ్ కూటమి ప్రభుత్వానికి గతంలోనే విజ్ఞప్తి చేశారు.

## పదోన్నతి పొందిన సిబ్బందికి సత్కరించిన నగర సీపీ



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 29 : విశాఖపట్నం సిటీ పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది సిబ్బంది 04 అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లుగా, 01 మహిళా హెడ్ కానిస్టేబుల్ గా ,05 హెడ్ కానిస్టేబుల్ గా మరియు 01 ఆర్మడ్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సందర్భంగా డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.,కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ వాళ్ళ కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సత్కరించారు. నూతన పదోన్నతి సంబంధించిన ర్యాంకులను, పోస్టింగ్ ఆర్డర్లను ఎన్. బాలసుబ్రమణ్యం, ఐ.పి.ఎస్, డి.జి.పి(కో-ఆర్డినేషన్స్) తో కలిసి స్వయముగా అందజేశారు .

## ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు.



కాంగ్రెస్ పార్టీ వేములకొండ గ్రామ శాఖ అధ్యక్షులు వేల్పుల వెంకటేశం.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 29. మీడియాతో మాట్లాడుతూ "రంజాన్ మానవత్వాన్ని మేలుకోలిపే పవిత్రమైన మాసం. మానవాళికి మంచి జీవన మార్గాన్ని సూచించే దివ్య పర్వదినం," అని అన్నారు. రంజాన్ మాసాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించే ముస్లిం సోదర సోదరీమణుల కు మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 29 : పరవాడ మండలం రావాడ గ్రామం పంచాయతీ లో వియ్యపు చిన్నా (మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు) తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావం దినోత్సవం వేడుకలు లో పాల్గొని తెలుగుదేశం జెండా ఎగురు వేయడం జరిగింది. కేక్ కటింగ్ చేసి, సీనియర్ టిడిపి నాయుకులు కు సాలపు రమణ, మరిసా అప్పలరాజు కు సన్మానం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సాలపు రమణ , కోన కృష్ణ, బండారు అప్పల నాయుడు, కూంద్రపు అప్పల నాయుడు, కూంద్రపు నాయుడు, మొటూరు సూరి బాబు, చుక్క తాతరావు, మరిసా అప్పలరాజు, పైల మహేష్, సిరపురపు అప్పల నాయుడు, శిరపురపు కనకారావు, కొత్తూరు కృష్ణ,కావలి అప్పలకొండ, మొల్లి బాలాజీ,చుక్క లక్ష్మి, కొత్తపల్లి అపర్ణ, మరిసా సత్యవతి, ఆచంట నాగమని, ద్వార పూడి సత్య,మరియు గ్రామ పెద్దలు, యువకులు, తెలుగుదేశం పార్టీ నాయుకులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టడానికి పుట్టింది తెలుగు దేశం పార్టీ

తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్



సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 29 : తెలుగు దేశం పార్టీ ప్రజల పార్టీ అని ఆ పార్టీ ప్రభంజనాన్ని ఆపడం ఎవరి తరం కూడా కాదని తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని బీచ్ రోడ్ లో ఎన్టీఆర్ విగ్రహానికి తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ శనివారం ఉదయం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. వైయస్ జగన్మోహన్ రెడ్డి 2010లో పార్టీని పెట్టి 2019లో అధికారంలోకి వచ్చారన్నారు. అంటే దాదాపు తొమ్మిదేళ్ల పాటు తర్వాత అధికారం వచ్చిందన్నారు. కానీ నందమూరి తారక రామారావు పార్టీ పెట్టిన 9 నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చి ప్రపంచ రికార్డు సాధించారన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన అన్న నందమూరి తారక రామారావు ప్రేరణతో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు మూలస్థంభాలు గా నిలిచి 2024 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి సాగనంపి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు చేసి తెలుగువారి పౌరుషం చాటి చెప్పారు. టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తెలుగు దేశం పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి బోదేపూడి దొరబాబు, మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్యాం ప్రసాద్, టిడిపి 14 వ వార్డు అధ్యక్షుడు పి.వి.వసంతరావు, లాడి కిషోర్ కుమార్, బి.దన్ని, ఈ.సత్తిబాబు, దువ్వి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మాగంటి కళాపీఠం ఆధ్వర్యంలో కవి గాయక సమ్మేళనం....!





- 40 మంది కవులతో మనోరంజకంగా సాగిన కవి సమ్మేళనం.....
- మాగంటి సూర్యం స్ఫూర్తితో కళలను కళాకారులను ప్రోత్సహిస్తున్నాం.
- లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల కో డైరెక్టర్ సాయి సూర్య.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,** శ్రీ విశ్వ వాసు నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని తెలుగు కలలు కళాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో శ్రీ మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో శనివారం స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో నిర్వహించిన కవి గాయక సమ్మేళనం మనోరంజకంగా కొనసాగింది. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్య నేతృత్వంలో నిర్వహించిన ఈ కవి గాయక సమ్మేళన కార్యక్రమానికి సుమారు 40 మంది కవులు కళాకారులు హాజరై ఉగాది యొక్క ప్రత్యేకతను తెలుగు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కవితలను తెలుగు భాషా ప్రాముఖ్యతను తెలియపరిచే పద్యాలను పాడి అర్థాలను వివరించి తెలుగు భాష గొప్పతనాన్ని తెలుగు నామ సంవత్సర ప్రత్యేకతను ఉగాదికి ఉన్న విశిష్టతను తెలియపరిచారు. ఈ కార్యక్రమానికి పర్యావరణ ప్రేమికులు గొల్ల భూపతి రావు అధ్యక్షత వహించగా విశ్రాంత డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయులు తిప్పన సిద్దులు ప్రముఖ కవిత్రి చిట్టి లలిత లు మాట్లాడుతూ మన తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కాపాడే విధంగా మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల వారు ఇటువంటి కవి సమ్మేళనాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. తెలుగు సంవత్సరాది ఉగాది సందర్భంగా జీవితంలో ఉగాది రుచులదిరిగానే సంతోషాలు సుఖాలు, కష్టాలు, దుఃఖాలు, సమపాలనలో ఉంటాయని తెలియపరచటమే ఉగాది యొక్క ప్రత్యేకత అని అన్నారు. మాగంటి సూర్యం జీవించిన కాలంలో కళాకారులను కవులను అనేక సందర్భాలలో ప్రోత్సహిస్తూ సాహితీ స్రవంతి మాగంటి కళాపీఠం లతోపాటు భద్రాద్రి కళావేదికలను ప్రోత్సహిస్తూ మన సంస్కృతి సంప్రదాయాలను తెలిసే విధంగా ఆయన కృషి చేశారని గుర్తు చేశారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన కవులు కళాకారులు వివిధ అంశాలపై తమ కవితలను పాటలను వినిపించగా హాజరైన కవులందరినీ మాగంటి కళాపీఠం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పామరాజు తిరుమలరావు కవి ప్రసాద్ ఎర్రంశెట్టి పూర్ణిమ తదితర కవులు కళాకారులు పాల్గొన్నారు

**మాగంటి సూర్యం గారి స్ఫూర్తితో తెలుగు కళా రంగ అభివృద్ధికి కృషి చేస్తాం.....**
**మాగంటి సాయి సూర్య**

కలల అన్న కళాకారులు అన్న మాగంటి సూర్యం కి అమితమైన ప్రేమ అనురాగాలు ఉండేవి కళాకారులను ప్రోత్సహించేందుకు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో అనేక కళా సమ్మేళనాలు ఇష్ట గోస్టులు కవితా చర్చ కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహించేవారు. ఎంతోమంది ఏజెన్సీ ప్రాంత కళాకారులను వెలుగులోకి తీసుకువచ్చి వారి ప్రతిభను ప్రపంచానికి తెలిసేలాగా మాగంటి సూర్యం కృషి చేశారు అంతేకాకుండా ఇతర ప్రాంతాల నుండి కళాకారులను కవులను భద్రాచలం తీసుకువచ్చి వారి ప్రతిభను ఈ ప్రాంత ప్రజలకు పరిచయం చేయడంలో మాగంటి సూర్యం కృషి మరువలేనిది. మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో అనేక రకాల కళాసేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను తెలుగు నామ సంవత్సరం యొక్క ప్రత్యేకతను ఉగాది వంటి తెలుగు సంవత్సరాది విశిష్టతను నేటితరం వారికి తెలిసేందుకు ఇటువంటి కవి సమ్మేళనాలు ఉపయోగపడతాయన్న లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం. సుమారు 40 మంది కవులు కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించి ఉగాది యొక్క విశిష్టతను తెలియజేశారు భవిష్యత్తులో మాగంటి కళా పీఠం ఆధ్వర్యంలో మరిన్ని కళా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాము

# కాపుపల్లి రవీంద్రారెడ్డికి గౌరవ డాక్టరేట్




**పలమనేరు మార్చి 29 సీకే న్యూస్:** కాపుపల్లి రవీంద్రారెడ్డికి తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రానికి విడదీయరాని బంధం ఉందని చెప్పవచ్చు.

తిరుమలలో జరిగే నిత్యాన్నదానానికి, కాపుపల్లి రవీంద్రారెడ్డి కొన్ని వేల టన్నులు కూరగాయలను, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్ర నుండి, దాతల సహకారంతో, ఇప్పటివరకు పంపిస్తూనే ఉన్నారు.ఆయన సేవలను గుర్తించిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు తమిళనాడుకు చెందిన హెూసూర్లో, కాపుపల్లి రవీంద్రారెడ్డికి గౌరవ డాక్టరేట్ ఇచ్చి, ఆయనను సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ సభ్యులు మరియు పలమనేర్ నిత్యాన్నదానానికి కూరగాయలు సేకరించే సభ్యులు కాపుపల్లి రవీంద్రారెడ్డి, కిషోర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు.
## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 29.** మీడియాతో మాట్లాడుతూ "రంజాన్ మానవత్వాన్ని మేలుకోలిపే పవిత్రమైన మాసం. మానవాళికి మంచి జీవన మార్గాన్ని సూచించే దివ్య పర్వదినం," అని అన్నారు. రంజాన్ మాసాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించే ముస్లిం సోదర సోదరీమణుల కు మీడియా ద్వారా శు భాకాంక్షలు తెలియజేశారు.

# మద్యం దుకాణంలో చోరీ







**మార్చ్ 29, (సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ వడియారం గ్రామం శ్రీ కనకదుర్గ వైన్స్ లో. అర్థ రాత్రి వైన్స్ షేటర్లు పగలగొట్టి దొంగ తనానికి పాల్పడిన దుండగులు, షాప్ షట్టర్ పగులకొట్టి, లోనికి చొరబడి 50 వేల నగదుతో పాటు 50వేల మద్యం బాటిళ్లను తీసుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. ఉదయం చోరీ విషయాన్ని గుర్తించిన స్థానికులు , బాధితులకు, సమాచారం అందించగా, యజమాని స్థానిక చేగుంట పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించిన, చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి పోలీసులు,

## ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేసు బుచ్చిరెడ్డి
కంచనపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 29..** మీడియాతో మాట్లాడుతూ "రంజాన్ మానవత్వాన్ని మేలుకోలిపే పవిత్రమైన మాసం. మానవాళికి మంచి జీవన మార్గాన్ని సూచించే దివ్య పర్వదినం," అని అన్నారు. రంజాన్ మాసాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించే ముస్లిం సోదర సోదరీమణుల కు మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్

**బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం .**

**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 29.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడు మీడియాతో మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిర్వహించి ఆరు గ్యారంటీలను పూర్తిగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచిన ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, కళ్యాణ లక్ష్మి పథకం లక్ష రూపాయలు. తులం బంగారం ఇస్తా అన్నారు అర్హులైన అభ్యర్థులకు ఇంతవరకు ఈ సంక్షేమ పథకం అందలేదు,అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని,కొత్త పెన్షన్లు ఇండ్లు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడం వలన ఒకే కుటుంబంలో ముగ్గురు కాపురాలు చేసే పరిస్థితి ఏర్పడిందని,రైతులకు పూర్తిగా రుణమాఫీ కాక రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఎండిన పంట పొలాలకు ఎకురానికి 35000 నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని మీడియా ద్వారా మాట్లాడినారు.

## రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు.



- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడు సంఘం గ్రామం .

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 29.** మీడియాతో మాట్లాడుతూ "రంజాన్ మానవత్వాన్ని మేలుకోలిపే పవిత్రమైన మాసం. మానవాళికి మంచి జీవన మార్గాన్ని సూచించే దివ్య పర్వదినం," అని అన్నారు. రంజాన్ మాసాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించే ముస్లిం సోదర సోదరీమణుల కు మీడియా ద్వారా శు భాకాంక్షలు తెలియజేశారు.

## ముస్లిం సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పులిపలుపుల రాములు గౌడ్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 29.**

మీడియాతో మాట్లాడుతూ "రంజాన్ మానవత్వాన్ని మేలుకోలిపే పవిత్రమైన మాసం. మానవాళికి మంచి జీవన మార్గాన్ని సూచించే దివ్య పర్వదినం," అని అన్నారు. రంజాన్ మాసాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో ఆచరించే ముస్లిం సోదర సోదరీమణుల కు మీడియా ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామ పంచాయతీ ఈవో పై చర్యలు శూన్యం.

- కలెక్టర్ స్పందించాలి బిల్డింగ్ పడిపోయిన ఘటనపై బాధ్యుల్ని శిక్షించాలి.
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ డిమాండ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,** భద్రాచలం పట్టణంలో ఆరు అంతస్తుల భవనం కుప్ప కూలిన ఘటనలో ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోవుటకు లికారణమైన బిల్డింగ్ ఓనర్ పై అందుకు తోడుపడ్డ గ్రామ పంచాయతీ ఈవో పై క్రిమినల్ కేసులు పెట్టి శిక్షించండి. కార్మికుల కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలి.

భద్రాచలం సిపిఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ మునిగేలా శివ ప్రశాంత్ అధ్యక్షన జరిగింది. ప్రెస్ మీట్ లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే.రంగారెడ్డి, టి యు సి ఐ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కె కల్పన మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో మార్చి 26 మధ్యాహ్నం రెండు గంటల కు ఆరు అంతస్తుల భవనం కుప్ప కూలిన ఘటనలో ఇద్దరు భవన నిర్మాణ కార్మిక మేస్త్రిలో ఉపేందర్ కామేశ్వరరావు మృతి చెందారు. ఇది బాధాకరమైన విషయం భద్రాచలం షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున బౌలా అంతస్తులు భవనలు నిర్మించుట చట్ట విరుద్ధం అని వారన్నారు. ఈ విషయం ప్రభుత్వ అధికారులకు ముఖ్యంగా గ్రామ పంచాయతీ ఈ ఓ శ్రీనివాసరావు బాధ్యత ఎక్కువ. వెడ్డింగ్ ఓనర్ శ్రీపతి శ్రీనివాసరావు కు విషయం తెలిసిన డబ్బులతో చట్టం ఉల్లంఘనకు పూనుకోవడం వల్ల ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోళ్ళ పూటకు కారణమైనందున తనపై క్రిమినర్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని సహకరించిన గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాస్ పై కూడా బాధ్యుణ్ణి చేయాలని ప్రభుత్వ%శీ% ఘటన పై స్పందించారని మృతుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని కుటుంబం లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని స్థానికుల అనుమానం ప్రకారం ఇంకా మృతులు ఉన్నారని చెబుతున్నందున శిథిలాలను పూర్తిగా తొలగించాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేస్తుంది బిల్డింగ్ ఓనర్ పై అక్రమ చర్యలు , ఆయన సంపాదనపై కూడా సిబి సిఐడి విచారణ జరిపించాలి లేనియెడల ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో. ఎద్దులాపురం గోపాలరావు టీ యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు, పెద్ద బోయిన సతీష్ టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి ,మునిగేల శివ ప్రశాంత్ పిడిఎస్యు రాష్ట్ర నాయకులు, సోంపల్లి అయోధ్య భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు, తనగపూడి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎన్ హెచ్ ఆర్ సి సి ఎఫ్ చైర్మన్.



**చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం గంగవరం మండలం మార్చి 29 సి కె న్యూస్ :** వేమనపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు పలమనేరు నుండి మారేడుపల్లి మీదుగా, శనివారం సాయంత్రం, తమ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో, ఎదురుగా రాంగ్ రూట్లో వస్తున్న వాహనాన్ని తప్పించబోయి, అదుపుతప్పి కింద పడి గాయాల పాలయ్యారు. ఈ ప్రమాదంలో మునెప్ప60 చెయ్యి విరగగా, మొగిలమ్మకు 58 స్వల్ప గాయాలయ్యాయి. అదే సమయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ చైర్మన్ మాదేశ్ తన సిబ్బంది శివశంకర్ కారులో వస్తుండగా, ప్రమాదాన్ని గుర్తించి ,తన వాహనంలో, గాయపడ్డ క్షతగాత్రులను పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. మానవత్వంతో వెంటనే స్పందించిన తీరు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# గోర్ బోలీ (బంజారా బాష) ను రాజ్యాంగం లోని 8వ షెడ్యూల్ లో చేర్చలి

- కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో తీర్మాన ఆమోదం తెలపాలి



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** గోర్ బోలీ (బంజారా బాష) ని రాజ్యాగంలోని 8 వ షెడ్యూల్ లో చేర్చాలని ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సపవత్ రాములు నాయక్ కృషి తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ లో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి కి, స్థానిక మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, క్యాబినెట్ మంత్రులకు , ఎమ్మెల్యే లకు , బంజారా ఎమ్మెల్యే లకు ధన్యవాదములు తెలిపిన ఏఐబిఎస్ఎస్ అల్ ఇండియా బంజారా సేవ సంగ్ జిల్లా అధ్యక్షులు ధరవత్ రామ్మూర్తి నాయక్ . దేశం లో 15 కోట్ల పైగా బంజారా భాష మాట్లాడే వాళ్ళు ఉండటంతో దీనిని రాజ్యాంగం లోని 8 వ షెడ్యూల్ లో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో తీర్మానం పెట్టి బంజారా గోర్ బోలిని అధికార భాషగా అమలు చెయ్యాలి అని తీర్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జర్పలా భీముడు నాయక్ , సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ , తెలంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు భూక్యా శోభన్ నాయక్ , ఏఐబిఎస్ఎస్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర అశోక్ నాయక్ , ఎల్ హెచ్ పి ఎస్ స్టేట్ ఇంచార్జి బానోత్ రంజిత్ నాయక్ , పాలేరు అధ్యక్షులు తేజవత్ పంతులు నాయక్ , లకావత్ నగేష్ నాయక్ , బానోత్ బాబు నాయక్ లు పాల్గొన్నారు .

# ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి అభినందనలు తెలియజేసిన ఆల్ పెన్షనర్స్ అభినందనలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,** ఎమ్మెల్సీగా నీతి నిజాయితీ నిబద్ధతతో ఆరేళ్లు ఆదర్శవంతమైనటువంటి పనితీరు క నపరిచి ఉపాధ్యాయ అధ్యాపక సమస్యలు మరియు రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ముఖ్యంగా పెన్షనర్ల యొక్క రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను ఈ కుబేరులో పెండింగ్ పడిన ఏరియల్ విషయము లోఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేసి శనివారం పదవీ విరమణ పొందుతున్న ఎమ్మెల్సీ శ్రీ అలుగు బెల్లినర్సిరెడ్డి గారికి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం భ డివిజన్ కమిటీ. అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు మరియు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి. డివిజన్ నాయకులు సుబ్బయ్య చౌదరి ఎస్ రాజబాబు టి శివప్రసాద్ మాదిరెడ్డి రామ్మోహన రావు. ఐలయ్య. పరిటాల సుబ్బారావు. దుర్గాప్రసాద్ . రాజు. తదితరులు పాల్గొన్న సమావేశంలో డివిజన్ కమిటీ పక్షాన అభినందనలు, మరియు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాం. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు. ప్రధాన కార్యదర్శి కేఎస్ ఎల్ వి ప్రసాద్ కోశాధికారి డి కృష్ణమూర్తి

# గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అవగాహన సదస్సు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న షీ టీం ఎస్సై రమాదేవి




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 29,** కొత్తగూడెం కూలీ లైన్ అంగన్వాడీ సూపెర్వైజర్ అంగనవాడి టీచర్స్ నిర్వహించిన గర్ల్ చైల్డ్ ఎంపవర్మెంట్ అనే అంశం పైన అవేర్నెస్ ప్రోగ్రాం కూలీ లైన్ హైస్కూల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథిగా షీ టీమ్ ఎస్సై రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగ సమానత్వం, మహిళా సాధికారత, చదువు వల్ల కలిగే ఉపయోగాలు, మహిళలు, సమాజం లో ఆడపిల్లలు ఎదురుకునే సమస్యలు, షీ టీమ్ పాత్ర, గురించి అవగాహనా కల్పించడం జరిగింది,ఆడపిల్లలు బాగా చదివి ఉద్యోగం చేయడం వల్ల మానసికంగా దైర్యంగా ఉండొచ్చు, ఏదైనా సమస్యని ఎదురుకునే దైర్యం, అన్యాయం జరిగితే ప్రశ్నించే దైర్యం వస్తుంది అన్నారు.తనతో పాటు తన కుటుంబానికి దైర్యం ఇవ్వచ్చు, సమాజంలో గౌరవం, గుర్తింపు పొందవచ్చు.

ఆడపిల్లలు సమాజంలో కానీ ఇంట్లో కానీ ఎలాంటి వేధింపులకి గురైన నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించొచ్చు అని వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని తెలిపారు. టీమ్ ఫోన్ 8712682131 నెంబర్ కి కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వగలరు అని తెలపడం జరిగింది .ఈ కార్యక్రమాం లో కూలీ లైన్ అంగన్వాడీ సూపెర్వైజర్ శారద, ప్రధానోపాధ్యాయుడు లాలు, అంగన్వాడీ టీచర్స్, స్కూల్ సిబ్బంది, షీ టీమ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలోనే రికార్డు స్థాయిలో అత్యధిక బొగ్గు రవాణాను చేసిన కొత్తగూడెం ఏరియా.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,** కొత్తగూడెం ఏరియా 28 మార్చ్ 2025 న ఒక్క రోజుకు గాను 80,931 టన్నుల బొగ్గు రవాణా చేసి సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా బొగ్గు రవాణా చేసిన ఏరియాగా రికార్డు నెలకొల్పింది. ఇందులో రైలు మార్గం ద్వారా 17 రేకులు (జే.వి.ఆర్.సి హెచ్.పి - 12 రేకులు ఆర్.సి హెచ్.పి - 05 రేకులు ) బొగ్గు రవాణా చేసి రైలు మార్గం ద్వారా 67,853 టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 13,078 టన్నులు మొత్తంగా 80,931 టన్నుల బొగ్గు రవాణా చేసింది. గత ఏడాది తేదీ.30 మార్చి 2024న 69,719 టన్నుల బొగ్గు రవాణాను రైలు మార్గం ద్వారా 15 రేకులు (జే.వి.ఆర్.సి హెచ్.పి - 12 రేకులు ఆర్.సి హెచ్.పి %-% 03 రేకులు ) చేసి 60,059 టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 9,660 టన్నులు మొత్తంగా 69,719 టన్నుల బొగ్గు రవాణా చేసి సృష్టించిన రికార్డును ఇప్పటి వరకు మొత్తం సింగరేణిలో ఏ ఏరియాకు సాధించని ఘనత కొత్తగూడెం ఏరియా కు దక్కింది. కొత్తగూడెం ఏరియా ఈ అరుదైన రికార్డును (80,931 టన్నుల బొగ్గు రవాణా ) సాదించడం ద్వారా తాను సృష్టించిన రికార్డును తానే అధిగమించి, రక్షణతో కూడిన ఈ సరికొత్త రికార్డును నెలకొల్పడం చాలా ఆనందదాయకంగా ఉందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రికార్డు ను నెలకొల్పటంలో భాగస్తులైనటువంటి ఉద్యోగులకు, అధికారులకు యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇదేవిధంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి రవాణా సాధించి కొత్తగూడెం ఏరియా పురోగాభివృదికి తోడ్పడుతూ కంపెనీ పురోగాభివృద్ధిలో కొత్తగూడెం ఏరియా ప్రధాన భూమిక పోషించటానికి కృషిచేయాలని తెలియజేశారు.

# ఒక్కరోజులో 3.25 లక్షల టన్నుల బొగ్గు రవాణా.

**సింగరేణి చరిత్రలో ఆల్ టైం రికార్డ్ ఉద్యోగుల కు అభినందనలు తెలిపిన సీఎండీ .ఎన్.బలరామ్.**




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 29,** సింగరేణి చరిత్రలో శుక్రవారం బొగ్గు రవాణాలో ఆల్ టైం రికార్డు నమోదయింది. మూడు షిఫ్టులలో కలిపి సింగరేణి మొత్తం మీద 3,25,243 టన్నుల బొగ్గును వినియోగదారులకు రవాణా చేశారు. దీనిలో రైల్వే రేకుల ద్వారా గత ఏడాదితో పోల్చితే అత్యధికంగా బొగ్గు రవాణా చేయటం కూడా మరో ఆల్ టైం రికార్డే !!

ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ ఎన్. బలరామ్ హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి శనివారం ఉదయం డైరెక్టర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో వీడియో సమావేశం నిర్వహించి తన అభినందనలు తెలియజేశారు. అందరూ సమష్టిగా కృషి చేయడం వల్లనే ఈ అరుదైన రికార్డు సాధ్యమైందనీ, ఇదే ఒరవడితో వర్షాకాలం వరకు అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలని తద్వారా విద్యుత్ డిమాండ్ కు తగినంత బొగ్గును థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాలన్నారు. రానున్న మూడు నెలల కాలంలో ఇదే విధంగా పని చేస్తూ వచ్చే ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధనకు గట్టి పునాది వేయాలని సూచించారు.

దేశంలో విద్యుత్ డిమాండ్ గరిష్ట స్థాయికి చేరుతున్నప్పటికీ నిరంతరాయంగా విద్యుత్ సరఫరాకు వీలుగా మన రాష్ట్రంతోపాటు మనతో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ప్రణాళికాబద్ధంగా సరిపడా బొగ్గును సరఫరా చేయగలిగామన్నారు. దీంతో గతంలో ఎన్నడూ లేనంతగా థర్మల్ విద్యుత్ కేంద్రాల వద్ద 7.24 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని గుర్తుచేశారు. రానున్న రోజుల్లోనూ ఇదే విధంగా అన్ని థర్మల్ కేంద్రాలకు సమృద్ధిగా బొగ్గు సరఫరా చేయడానికి సమష్టిగా కృషి చేయాలన్నారు.

శుక్రవారం అత్యధికంగా బొగ్గు రవాణా జరగడంలో సంస్థ డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, అన్ని గనులు, సి.హెచ్.పి.ల అధికారులు, ఉద్యోగులు, కార్మికులు సమష్టిగా కృషి చేసి మంచి ఫలితాలు సాధించారని ఆయన అభినందించారు. కొత్తగూడెం నుంచి ఎక్కువ పరిమాణంలో బొగ్గు సరఫరా చేయడం పై ఆ ఏరియా ఉద్యోగులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**కొత్తగూడెం వీకే ఓపెన్ కాస్ట్ కు పర్యావరణ అనుమతులు.**

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్తగూడెం వెంకటేశ్ ఖని( వీకే) ఓపెన్ కాస్ట్ కు పూర్తిస్థాయి పర్యావరణ అనుమతులు లభించాయన్నారు. ఈ మేరకు ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన ఎన్విరాన్మెంట్ అప్రైజల్ కమిటీ సమావేశంలో అనుమతులు లభించినట్లు వెల్లడించారు. వీకే ఓపెన్ కాస్ట్ ను అతి త్వరలో ప్రారంభించుకోబోతున్నామని, అనతి కాలంలోనే రొంపేడు ఓపెన్ కాస్టు (ఇల్లందు) గనికి కూడా అనుమతులు రానున్నాయని, కనుక వచ్చే ఏడాది నిర్దేశిత 76 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడానికి సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్వీ సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పా, పి అండ్ పి), ఈడీ (కోల్ మూమెంట్) ఎస్ డి ఎం.సుభానీ, జీఎం (సీపీపీ) మనోహర్, జీఎం(మార్కెటింగ్) ఎన్.వి. రాజశేఖరరావు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# టి డబ్ల్యూ జె ఎఫ్ లో 15 మంది విలేకరుల చేరిక..



**సి కె న్యూస్ ప్రతినిధి:** వివిధ పత్రికలు చానల్లో పనిచేస్తున్న జర్నలిస్టు సోదరులు శనివారం ఖమ్మంలో టీ డబ్ల్యూ జేఎఫ్ లో సుమారు 15 మంది జర్నలిస్టులు సభ్యత్వం తీసుకొని తమ అభిప్రాయాలను టిడబ్ల్యుజేఎఫ్ నేతలతో పంచుకున్నారు.. జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక యూనియన్ ఫెడరేషన్ అని తాము భావిస్తున్నామని, అందుకే తమ ఇష్టపూర్తిగా ఫెడరేషన్ లో సభ్యత్వం తీసుకుంటున్నట్లు జర్నలిస్టు సోదరులు పేర్కొన్నారు.. జర్నలిస్ట్ నగేష్ ఆధ్వర్యంలో 15 మంది జర్నలిస్టు సోదరులకు టీ డబ్ల్యూ నేతలు జె ఎఫ్ నేతలు శ్రీనివాసరెడ్డి సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్ , సివిఆర్ శ్రీనివాస్ లు , యాకేష్ , మానుకొండ రవి కిరణ్ , సభ్యత్వం అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేతలు యాకేష్, జానీపాషా, అర్షద్, యాకూబ్ పాషా, యెగినాటి మాధవ్, సుభాన్ ,ఫయాజ్ తదితరులున్నారు...

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టులను పరామర్శించిన టిడబ్ల్యూజేఎఫ్ బృందం..



**సి కె న్యూస్ ప్రతినిధి:** ఎన్ టివి టౌన్ రిపోర్టర్ సాయి, దిశ పత్రిక జర్నలిస్ట్ ఉపేందర్ లు ఖమ్మం నగరంలో రోడ్డుప్రమాదంలో గాయాలపాలు కావడంతో సమాచారం తెలుసుకున్న టీ డబ్ల్యూ జేఎఫ్ బృందం హుటాహుటిన ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ కు సమాచారం అందించి మెరుగైన వైద్య సేవలు అందించాలని %ఔజీఖీ% నేతలు శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కోరారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టులకు,అన్ని విధాలుగా అండగా ఉంటామని వారి కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు.. క్షతగాత్రులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో సివిఆర్ శ్రీనివాస్, యాకేశ్, జానిపాషా, సుభాన్, మూర్తి,లు ఉన్నారు..

# ఇందిరమ్మ రాజ్యంలో... ప్రతిరోజూ పండగే...!

- రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిరోజూ పండగ రోజే అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శు భాకాంక్షలు తెలుపుతూ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గడిచిన 15 నెలల కాలంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేసిన పాలనపై తెలంగాణ ప్రజలందరూ సంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కావాల్సిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతుందని తెలిపారు. మహిళల కోసం ఆర్టీసీ ఉచిత బస్సు, రూ. 500కే గ్యాస్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు బంధుతో పాటు సన్నాలకు బోనస్ కల్పించిన ఘనత తమదేనన్నారు. ఇళ్లు లేని పేద, మధ్యతరగతి ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా మంజూరు చేస్తూ వస్తున్నామని దీనిపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. తాజాగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువకుల ఉపాధి కోసం రాజీవ్ యువవికాస్ పేరుతో రూ. 50వేల నుంచి రూ.4లక్షల రుణం ఇచ్చే పథకాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాల్లోని సుమారు 5లక్షల మందికి పైగా యువతకు ఉ పాధి దొరుకుతుందని వెల్లడించారు. ఆదివారం నుంచి ప్రారంభం కానున్న 'శ్రీ విశ్వావసు నామ' సంవత్సరంలోనూ ఇదే రకమైన పాలనను కొనసాగిస్తూ తెలంగాణ ప్రజలకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దరిచేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# రామాలయం పరిసర ప్రాంతాలలో పర్యటించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంతాల్లో పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.టెంపుల్ అభివృద్ధి కోరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన సందర్భంగా అక్కడ పరిస్థితులను ప్రత్యక్షంగా వెళ్లి పర్యటించారు. ఇంటి యజమానులకు నష్టపరిహారాన్ని ఇస్తున్నారు. షాపులు అద్దెకి ఉంటున్న మేము నష్టపోతున్నమని తెలియజేశారు.

లఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...



## సిటీ స్టైల్ జిమ్ లో నిర్వహించవలసిన పవర్ లిఫ్టింగ్ ఎంపిక పోటీలు ఏప్రిల్ 9కి వాయిదా.

జిల్లా జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,
హైదరాబాదులోని రామంతపూర్ లో ఏప్రిల్ 18,19 తారీకులలో జరిగే క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ మరియు మే నెలలో జరిగే ఎక్విప్డ్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు జిల్లాస్థాయి ఎంపికలను నిర్వహించవలసి ఉండగా ఏప్రిల్ ఒకటవ తారీఖున సిటీ స్టైల్ జిమ్ లో నిర్వహించుటకు గాను మీడియా ప్రముఖంగా తెలియజేశారు కానీ కొన్ని సాంకేతిక అనివార్య కారణాలవల్ల,ఈ యొక్క జిల్లాస్థాయి ఎంపిక పోటీలను ఏప్రిల్ 9వ తేదీన యధావిధిగా భద్రాచలం అంబేద్కర్ సెంటర్ లోని, సిటీ స్టైల్ జిమ్ సెంటర్లో నిర్వహించ బడతాయి. సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్ కేటగిరీలలో పురుషులు మరియు మహిళలకు అన్ని విభాగాలలో పోటీలు నిర్వహించబడతాయి. ఈ పోటీలో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు వారి యొక్క ఒరిజినల్ ఆధార్ కార్డుతో రావలసిందిగా కోరుచున్నాము. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి , వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) జాయింట్ సెక్రెటరీ గుగులోతు శోభన్ నాయక్ మరియు డి వి శంకర్రావు (ఎస్బిఐ రిటైర్డ్ మేనేజర్ ) తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ..ఉగాది పండుగ శుభాకాంక్షలు

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి



సి కె న్యూస్ ప్రతినిధి :ఖమ్మం: తెలుగు నూతన సంవత్సరాది (శ్రీ విశ్వావసు నామ సంవత్సరం) ఉగాది పండుగను పురస్కరించుకుని ప్రజలందరికీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. సామరస్య ధోరణిలో మెలగాలని సూచించే.. షడ్రుచుల ఉగాది పచ్చడిని ఆరాగిద్దాం, పంచాంగ శ్రవణం విని.. అందుకు తగ్గట్టుగా ఏడాది ప్రణాళికను రచించుకుందాం. అని పేర్కొన్నారు..అన్నీ శుభాలే జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## శ్రీచైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా సెమీ ఉగాది, రంజాన్ వేడుకలు





సి కె న్యూస్ ప్రతినిధి: స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా ఉగాది మరియు రంజాన్ పండుగ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉగాది పచ్చడిని తయారుచేసి తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందించారు. చక్కని మామిడి - తోరణాలతో పాఠశాలను అలంకరించారు. అలాగే ముస్లిం విద్యార్థులు చక్కని సేమియా పాయసం తయారుచేసి తమ మిత్రులకు ఇచ్చారు. మతసామరస్యానికి ప్రతీకగా్ న పిల్లలందరూ కలిసిమెలిసి ఆటలు ఆడి జరుపుకున్నారు. పాటలు పాడారు అలాయ్ బలాయి
ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు 'చిన్నతనంలోనే ఐకమత్య భావాన్ని పెంపొందించుకోవాలని, అన్ని పండుగలు కలిపి సోదరుల వలె జరుపుకోవాలని అందరూ కలిసిమెలిసి జీవిస్తూ దేశాభివృద్ధికి పాటుపడాలని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ , ..డైరెక్టర్ శ్రీమతి శ్రీవిద్య , పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ , వైస్ 'ప్రిన్సిపాల్ శ్రీమతి నివేదిత , ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్చార్జులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ పోరాటంతోనే వరద బాధితుల ఇంటి పన్నుల రద్దు..

**ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించాలి - శ్రీకాంత్ , వై విక్రమ్**




సి కె న్యూస్ ప్రతినిధి: ఖమ్మం కార్పొరేషన్ ఖమ్మం మున్నేరుకు వరదలు వచ్చిన కారణంగా రామన్నపేట నుంచి అగ్రహారం వరకు చాలా ప్రాంతాలు నీటి ముంపునకు గురి అయ్యాయని, ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక సహాయ కార్యక్రమాలు నిర్వహించామని , బాధిత కుటుంబాలకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇప్పివ్వాలని ధర్నా నిర్వహించడం ఫలితంగా కొంతవరకు నష్టపరిహారం ఇప్పించగలిగామని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పేర్కొన్నారు. ఇప్పుడు సిపిఎం పార్టీ ఆందోళన పోరు పోరాటం ఫలితంగా నష్టానికి గురైన వారికి ఇంటి పన్ను రద్దు చేశారని , ఈలోపు ఒకవేళ ఎవరినైనా టాక్స్ కట్టి ఉంటే మరల తిరిగి ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు అని తెలిపారు. కట్టకుంటే తీసుకోమని మున్సిపల్ అధికారులు తెలియజేశారని తెలియజేశారు. ఇలా సానుకూలంగా స్పందించినందుకు మున్సిపల్ కమిషనర్ కు ధన్యవాదాలు తెలియజేశారు సిపిఎం పార్టీ పోరాటం ఫలితంగానే ప్రజలకు లాభం జరిగిందని తెలిపారు అంతేకాకుండా సిపిఎం పార్టీ వరదలు వచ్చిన సందర్భంలో ప్రజలను ఆదుకోవడం కోలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడంలో మంత్రులను కలిసి సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లి అనేక సమస్యలు పరిష్కరించిందని ఈ సందర్భంగా అన్నారు అంతేకాకుండా ఎల్ఆర్ఎస్ కి డేట్ కూడా పెంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని ఎల్ఆర్ఎస్ సంబంధించి ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాలని ఎల్ఆర్ఎస్ లో గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వంలో దరఖాస్తులు చేసుకున్న వాటిని అన్నిటినీ పరిష్కరించాలని చెరువు శిఖం భూములు మరియు సమస్యలు ఉన్న భూములను అన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రతి సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెడుతున్నారని కానీ వాటిని అమలు చేయటం లో చిత్తశుద్ధి కనిపించడం లేదని దీనిని మేయర్ మరియు మున్సిపల్ కమిషనర్ దీనిపై దృష్టి పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జబ్బర్, నవీన్ రెడ్డి, భుక్యా శ్రీనివాసురావు, వజేనేపల్లి శ్రీనువాసురావు, నర్రా రమేష్, షేక్ బేగం, షేక్ ఇమామ్, కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు పాల్గొన్నారు

## పేదలకు ముందుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేరాలి....

- వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం కార్పొరేషన్, రఘునాధపాలెం మండలంలో పర్యటించి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మార్చి -29:ప్రభుత్వం చేపట్టే వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు ముందుగా పేదలకు చేరాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం కార్పొరేషన్, రఘునాధపాలెం మండలంలో పర్యటించి రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరాం హిల్స్ లో టి.యు.ఎఫ్.ఐ.డి. సి. నిధులు కోటి రూపాయలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, రఘునాథ పాలెం మండలం వి.వి. పాలెంలో వివి పాలెం ఎన్.ఎస్.పి. కెనాల్ నుండి ఇల్లందు - వైరా బైపాస్ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు 2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వివి పాలెం గ్రామం ఎస్.సి. కాలనీ నందు సి.ఆర్.ఆర్. నిధులు 60 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజల ఆశీర్వాదంతో అవకాశం మేరకు అభివృద్ధి పనులు చేపట్టడం జరుగు తుందని అన్నారు. అభివృద్ధి పనులలో ప్రజల సహకారం అవసరమని, ఐఏఎస్ అధికారి మున్సిపల్ కమీషనర్ గా ఉన్నారని, ఆయనతో మనం మరిన్ని కార్యక్రమాలు చేయించుకోవాలని మంత్రి తెలిపారు.
ఖమ్మం నగరంలో మంచినీటి సరఫరా పథకానికి మరో 220 కోట్లను ప్రభుత్వం త్వరలోనే మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైయినేజి వ్యవస్థ ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ నివేదిక పంపామని అన్నారు. ఖమ్మం నగరం చుట్టు చేపట్టిన జాతీయ రహదారులు పూర్తి చేసుకుంటే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని మంత్రి తెలిపారు.
అర్హులకు భూ పట్టాలను ఆర్డిఓతో సమన్వయం చేసుకుంటూ పరిష్కరించు కోవాలని అన్నారు. ఎన్టీఆర్ హాయంలో ఎత్తిపోతల పథకం మంజూరు చేయించామని అన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే అభివృద్ధి పనులను మండల అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మొదటి దశలో పేదలను ఎంపిక చేసి ఇండ్లు, ఇంటి పట్టాలు అందించాలని అన్నారు. ప్రతి సంవత్సరం ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని, దశల వారీగా అర్హులందరికీ అందిస్తామని అన్నారు.
శ్రీరామ్ హిల్స్ లో నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ మంత్రి ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్ల ప్రక్కన ఫుట్ పాత్ అభివృద్ధి కోసం 10 కోట్ల నిధులు మంజూరు చేశామని, వారం రోజులలో ఈ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు.
సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో సింథటిక్ రన్నింగ్ ట్రాక్, ఇండోర్ టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ స్టేడీయం ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇల్లందు క్రాస్ రోడ్డు సర్కిల్ లో నగరానికి ఆకర్షణీయంగా క్లాక్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు పారిశుధ్య నిర్వహణ, మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.
ప్రజలు కూడా సకాలంలో ఆస్తి పన్ను చెల్లించి మున్సిపల్ కార్పొరేషన్ కు సహకరించాలని, పారిశుధ్య నిర్వహణలో తమ వంతు పాత్ర పోషించాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని కోరారు.
ఈ సందర్భంగా గ్రానైట్ సబ్సిడీ రూ. 19 కోట్ల విడుదలకు సంబంధించిప్రభుత్వ ఉత్తర్వులు మంత్రి చేతులమీదుగా గ్రానైట్ వ్యాపారులకు అందించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, మార్కెట్ కమిటీ చైర్మన్లు హరినాథ బాబు, యరగర్ల హన్మంతరావు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ లో కల్యాణ లక్ష్మి,, షాదీ ముబారక్ ,ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

సీకే న్యూస్ మార్చ్ 29 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:
కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న నెల రోజుల లోపు చెక్కులు అందించే విధంగా అధికారులు పని చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి .ధర్మసాగర్ మండలాని ఎంపీడీవో కార్యాలయంలో 14మంది కల్యాణ లక్ష్మి,, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 14లక్షల 01వేయి 624రూపాయల విలువ గల చెక్కులను, 88మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 28లక్షల 81వేల రూపాయల విలువగల చెక్కులను మొత్తం 102మంది లబ్ధిదారులకు 42లక్షల 82వేల 624రూపాయల విలువగల చెక్కులను అందజేస్తూ
తదనంతరం ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆపన్న హస్తం అందిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు నేరుగా ఆర్థిక సహాయం చేరే విధంగా అత్యంత పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. కల్యాణ లక్ష్మి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న నెల రోజులలోపు చెక్కులు అందే విధంగా ఎప్పటికప్పుడు దరఖాస్తులు పరిశీలించాలని అధికారులకు సూచించారు. కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఎవరికీ కూడా ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఒకవేళ ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏడాదిలో 365రోజులు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఎలాంటి అవినీతి లేకుండా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు వెల్లడించారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ వల్ల దేవాదుల మూడవ దశలోని బాహుబలి పంపు ను ఈ నెల 27వ తేదీన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి గార్లతో కలిసి ప్రారభించుకున్నట్లు తెలిపారు. అతి త్వరలో మూడవ దశను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం 5వేల కోట్లతో పూర్తి అయ్యే దేవాదులను నిర్లక్ష్యం చేసి లక్ష కోట్లతో కుంగిపోయిన కాళేశ్వరం కట్టారని ఆరోపించారు. కొంత మంది మాట్లాడుతూ కడియం శ్రీహరికి దేవాదులకు సంబంధం లేదు. కడియం శ్రీహరి దేవాదులను ఎన్నడూ పట్టించుకోలేదు అని మాట్లాడుతున్నారు. వాళ్ళను చుస్తే జాలి పడాలో, నవ్వాలో అర్థం కావడం లేదని ఏద్దేవా చేశారు. ఏనాడూ కాలువల మొఖం చూడని పసలేని, పనికిరాని విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన రోజులలో కాలువల వెంట తిరుగుతూ ఒక్కో గ్రామానికి, ఒక్కో మండలానికి నీరు చేరే విధంగా పనులు చేయిస్తున్నని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందించాలనే సంకల్పం తో పని చేస్తున్నానని పేర్కొన్నారు. ఏడాది కాలంలో దేవాదులను పూర్తి చేసి నియోజకవర్గ ప్రజలకు అంకితం ఇస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పత్రికా ప్రచురణార్థం స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



సి కె న్యూస్ ప్రతినిధి:జిల్లా ప్రజలకు, జిల్లా కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు,అభిమానులకు, తీపి చేదు కలిసిందే జీవితం, కష్టం, సుఖం తెలిసిందే జీవితం. అట్టి మీ జీవితంలో ఈ ఉగాది మరెన్నో ఆనందోత్సవాలను ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు

## రాష్ట్ర ప్రజలందరికీ తెలుగు సంవత్సరాది ఉగాది శుభాకాంక్షలు

ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు



సి కె న్యూస్ ప్రతినిధి:బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉగాది పర్వదినం సందర్భంగా తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.శ్రీక్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు, దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెప్పారు.చంద్రమాస పంచాగం ప్రకారం మొదటినెల చైత్రశుద్ధ పాడ్యమి నాడు వసంత రుతువు ప్రారంభాన ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటామని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ రోజున షడ్రుచులు పులుపు,చేదు,తీపి,కారం, ఉప్పు,ఒగరుతో కూడిన పచ్చడిని సేవిస్తూ ఆస్వాదించి ఆనందిస్తామన్నారు.తెలుగు సంవత్సరం ఆరంభం రోజున ఆరు రుచులతో కూడిన పచ్చడిని సేవించడం ఆరోగ్యానికి ఒక వరం లాంటిదని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ పర్వదినాన కుటుంబ సభ్యులతో కలిసి భక్తిప్రపత్తులతో ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు,పంచాగ శ్రవణం,కవి సమ్మేళనాలలో పాల్గొనడం వల్ల శుభం కలుగుతుందన్నారు.శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో తెలుగు వారందరికి మరిన్ని శుభాలు కలుగాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

# ఉగాది పర్వదినాన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన...

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు
- జాతీయ రహదారుల నిర్మాణంతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు
- భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ నిమిత్తం 34 కోట్ల నిధులు మంజూరు
- ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా
- ఖమ్మం జిల్లాలో వివిధ అభివృద్ధి పనులపై మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, మార్చి -29:** ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.
శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.
సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు, రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు.
ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని, ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి, మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా, తల్లాడ, పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట, వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు, సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు. భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని, ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.
సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజి ని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా, సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు.
కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు.
పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు.
అమరావతి- భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని,హైదరాబాద్ - ఇల్లెందు - భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం- ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు. ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు.
ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారి నిర్మాణాలకు ప్రణాళికలు చేశామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గిపోతాయని అన్నారు.
ఉగాది పర్వదినాన ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఉంటుందని అన్నారు. రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు 3 సంవత్సరాలలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించా మన్నారు.
గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు.
సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని, ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.
ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ నరసింహరావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెం లో చలివేంద్రం ప్రారంభించిన సెక్రటరీ వెంకటేశ్వర్లు






**తల్లాడ/ మార్చి 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు శనివారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలెవరు తాగునీటికీ ఇబ్బంది పడకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్టు సెక్రటరీ తెలిపారు. ఈ సందర్భంగా సెక్రటరీ వెంకటేశ్వర్ల కి అన్నారుగూడెం గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# చేగుంట మండల ప్రజలందరికీ ఉగాది.శుభాకాంక్షలు

- మి సంఘ సేవకులు
- అయిత పురంజ్యోతి



**మార్చ్ 29 ( సీ కే న్యూస్) చేగుంట :** చేగుంట ప్రజలకు మరియు వివిధ గ్రామల ప్రజలందరికీ ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని పరంజ్యోతి ఆకాంక్షించారు.
తెలుగు సంస్కృతి ప్రతీక అయిన ఉగాది మీ జీవితాన్ని సుసంపన్నం చేయాలని కోరుకుంటూ, ఈ సంవత్సరం అంత,
సిరిసంపదలతో ఆయు ఆరోగ్యాలు, మీ కుటుంబాలు, సంతోషంగా జీవించాలని,ఉండాలి వారు కోరారు, మి అయిత పరంజ్యోతి,

# నవ శకానికి ప్రతిరూపం తెలుగుదేశం పార్టీ..

- తెదేపా మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు..
- తల్లాడలో ఘనంగా తెదేపా 43వ ఆవిర్భావ వేడుకలు..



**తల్లాడ, మార్చి 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
నవ శకానికి ప్రతిరూపంతో పాటు పేదల పార్టీగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని ఆ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కూచిపూడి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ స్థాపించిన అనతికాలంలోనే అధికారంలోకి వచ్చిన ఘనత తేదేపాకే దక్కుతుందన్నారు. గతంలో ఎన్నో పార్టీలు వచ్చినప్పటికీ కాలగర్భంలో కలిశాయని, తెదేపా మాత్రం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండటం వల్లే ఎంతో ఘన చరిత్ర కలిగి ఇన్నాళ్లు చెక్కుచెదరకుండా ఉందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా తెదేపా అధికారంలోకి రావడం ఖాయమని ఆయన జోస్యం చెప్పారు. తొలుత కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జై ఎన్టీఆర్.. జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సరికొండ శ్రీనివాసరాజు, మొక్కా కృష్ణ అర్జున్, దుగ్గినేని వెంకటేశ్వర్లు, ధూపాటి భద్రరాజు, టెంటు సురేష్, కొత్తపల్లి దానయ్య, యల్లంకి వెంకటయ్య, ఓర్సు గురవయ్య, కేతినేని చలపతిరావు, గరిక వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మలమహనాడు ఆధ్వర్యంలో అంబెడ్కర్ జయంతి కరపత్రాలు విడుదల



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 29,** ఏప్రిల్14న జరిగే డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ 134వ జయంతి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శనివారం స్థానిక ఆదర్శ నగర్ కాలనిలో
మలమహనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ మాలమహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ జయంతి కార్యక్రమం ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తూ సుమారు ఐదు వందల మందికి అన్నదానం చేస్తున్నామని ఈ ఏడాది కూడా అంబెడ్కర్ సెంటర్ లో ఏప్రిల్ 14న జరగబోయే
అంబెడ్కర్ జయంతి కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అల్లాడి జయ,తుమ్మల రాణి, దాసరి సామ్రాజ్యం,బట్టు లక్ష్మి కాంతం, దేగల వెంకటమ్మ, దాసరి వెంకన్న, దేగల ఏడుకొండలు, అల్లాడి వెంకటేశ్వర్లు, దేగల వాసు,తుమ్మల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి శనివారం స్పెషల్ సబ్ జైలు భద్రాచలం ను సందర్శించారు. ఈ సందర్భంగ విచారణ ఖైదీలతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ క్షణికావేశం లో చేసిన నేరాలతో ఖైదీలుగా మారి జైలు జీవితం గడపాల్సి వస్తుందని తద్వారా తమ విలువైన భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. విచారణ ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని తెలిపారు. ఈ సందర్భంగ జైలులో ఉన్నటువంటి ఖైదీలకు విచారించి న్యాయవాదిని నియమించుకునే స్తోమత లేని ఖైదులకు ఉచితంగా న్యాయవాదిని నియమించనున్నట్లు తెలిపారు. జైలు పరిసరాలు, ఖైదీలకు వడ్డించే ఆహారం, సదుపాయాలు,ఆరోగ్య పరిస్థితిల గురించి విచారించారు. ఖైదీలలో మార్పుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు పాల్గొన్నారు.

# మతసామరస్యంతోనే దేశాభివృద్ధి సాధ్యం.

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.
పివి కాలనీలో ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు.
ముఖ్య అతిథిగా పాల్గొన్న పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.
విశిష్ట అతిథిగా ఏరియా జిఎం దుర్గం రామచందర్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,** మత సామరస్యంతోనే దేశాభివృద్ధి సాధ్యమని జాతిపిత మహాత్మా గాంధీ నాయకత్వంలో కుల మతాలకతీతంగా దేశ ప్రజలందరూ ఏకతాటిపై నిలబడి తెల్లవారిపై పోరాడిన ఫలితంగానే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని మరలా అంతటి ఐక్యత ప్రదర్శిస్తేనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే నినాదాన్ని ముందుకు తీసుకువెళ్లాలని మత సామరస్యాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఏరియా ప్రాతినిధ్య సంఘం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) ఆధ్వర్యంలో బొంబాయి కాలనీ (పివి కాలనీ) మహమ్మదీయ మసీదులో శనివారం ఏర్పాటు చేసిన రంజాన్ మాసం ఉపవాస దీక్ష విరమణ ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీ వర్గాలకు ప్రత్యేకించి ముస్లిం సోదరులకు అందజేస్తున్న పలు రకాల ప్రోత్సాహకలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఎంతో అండగా ఉందన్నారు. ముస్లిం సోదరులు కూడా అటువంటి అభిమానాన్ని చాటుకుంటున్నారన్నారు.అనంతరం ముస్లిం సోదరులతో కలిసి ఆన ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు వారి కుటుంబ సభ్యులకు ముందస్తు ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. పీవీ కాలనీ ముస్లిం షాది ఖానా నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పాటు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి ప్రత్యేక చొరవ తీసుకోవడంతో భవన నిర్మాణం ప్రారంభమైందని అందుకు కృతజ్ఞతాభావంతో ముస్లిం సోదరులు ఎమ్మెల్యేని, విశిష్ట అతిధి ఏరియా జిఎం దుర్గం రామచందర్ ని అధికారులతో కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు . ముస్లిం మత పెద్దలు షేక్ అబ్దుల్ రవూఫ్ అధ్యక్షత వహించగా ఇంకా ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్, ఏజీఎం సివిల్ ధనసరి వెంకటేశ్వర్లు, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నయ్య త్యాగ రాజన్ ,ఏరియా ఉపాధ్యక్షులు వత్సవాయి కృష్ణంరాజు, సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ రవూఫ్, ఎండి షాబుద్దీన్,సూరపాక రాములు, మిద్దెపాక శ్రీనివాస్, మల్లికార్జున్, బుర్ర వెంకటేశ్వర్లు, బొడ్డుసంతోష్ చరణ్, రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పిరినాకి నవీన్, సామా శ్రీనివాసరెడ్డి, పూనే%శీ% శేఖర్, గాండ్ల సురేష్, రహీం, జీవరత్నం కూచిపూడి బాబు, గణేష్ రెడ్డి,ముస్లిం మత పెద్దలు ఎండి హబీబ్, ఎండి అమీనుద్దీన్, షేక్ కుద్దూస్, పర్వేజ్,ఇస్మాయిల్, ఇమామ్,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ని కలిసిన మాడ్గులపల్లి మండల కాంగ్రేస్ నాయకులు




**మాడుగులపల్లి సీకే న్యూస్ (ప్రతినిధి)మార్చి 29:** తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో భాగంగా డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ కు ఎమ్మెల్సీ పదవి దక్కడంతో మాడుగులపల్లి మండలం గజలాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మిర్యాలగూడ ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చిన్న కార్యకర్త నుండి ఎదిగి ఈరోజు ఎమ్మెల్సీ కావడం చాలా సంతోషంగా ఉందని ,కాంగ్రెస్ పార్టీలో కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు దక్కుతుందని అనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు. ఎమ్మెల్సీ శంకర్ గజలాపురం గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాలి కొండయ్య,సింగం ముత్తయ్య,పొలగాని వెంకటేశ్వర్లు,కుక్కముడి వెంకన్న,మాజీ వార్డ్ నెంబర్ గవ్వ ఉపేందర్ రెడ్డి,మండల నాయకులు జక్క నాగరాజు,ఉబ్బిడి సత్యనారాయణ,యువ నాయకులు అనిల్ రెడ్డి,జక్క నాగయ్య,గ్రామ యూత్ అధ్యక్షులు సింగం కార్తీక్,బట్టు మహేష్ చారి తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

# తోపుచర్ల గ్రామంలో ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవం



**మాడుగులపల్లి సికె న్యూస్ ప్రతినిధి మార్చి 29:**బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి ఎన్టీఆర్ పెట్టిన తెలుగుదేశం పార్టీ 43వ వార్షికోత్సవ సందర్భంగా మాడుగులపల్లి మండల పరిధిలోని తోపుచర్ల గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు షేక్ రసూల్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములపల్లి పిఏసీఎస్ చైర్మన్ జిల్లా అరహక్ కమిటీ సభ్యులు జడ రాములు యాదవ్ హాజరై జెండాను ఆవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కట్టా అనంతరెడ్డి మాజీ సర్పంచ్ వల్లబ్దాస్ యాకోబ్ సీనియర్ నాయకులు రాచూరి అంజయ్య ఎస్టీ సెల్ మండల నాయకులు వాంకుడోత్ గోపాల్ మంచికంటి జాన్ రెడ్డి మేడారపు విద్య సాగర్ వేముల కాశయ్య షేక్ అఫ్జల్ షేక్ అక్బర్ బంటు అంజయ్య బంటు రమేష్ లడ్డు జానీ మియా

## ఉగాది.శుభాకాంక్షలు మండల ప్రజలకు మాజీఎంపీపీ, శ్రీనివాస్



**మార్చ్ 29 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట ప్రజలకు మరియు వివిధ గ్రామల ప్రజలందరికీ చేగుంట మాజీ ఎంపీపీ మాసుల శ్రీనివాస్, తెలుగు సంవత్సరాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని ఎంపీపీ.ఆకాంక్షించారు. తెలుగు సంస్కృతి ప్రతీక అయిన ఉగాది మీ జీవితాన్ని సుసంపన్నం చేయాలని కోరుకుంటూ, ఈ సంవత్సరం అంత, సిరిసంపదలతో ఆయు ఆరోగ్యాలు, మీ కుటుంబాలు, సంతోషంగా జీవించాలని,ఉండాలి వారు అన్నారు,

## ఉరికిటి గణేష్ ఆధ్వర్యంలో ఘనంగా టి డి పి ఆవిర్భావ దినోత్సవం

టి డి పి జెండా ఆవిష్కరణ చేసిన వార్డ్ ప్రెసిడెంట్ ఉరికిటి గణేష్



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 29** : తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు విశాఖ సౌత్ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ ఆదేశాల మేరకు 29వ వార్డు తెలుగుదేశం ప్రెసిడెంట్ ఉరికిటి గణేష్ ఆధ్వర్యంలో వార్డు కమిటీతో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు క్లస్టర్ ఇంచార్జి రావి వెంకటేశ్వర, వార్డు జనరల్ సెక్రటరీ రాయన బంగార్రాజు, తెలుగుదేశం సీనియర్ నాయకులు పల్లా శ్రీనివాసరావు, ఒమ్మి శ్రీను ,మన్యల చినమ్మలు, దుక్క మంగవేణి, పళ్ళ చలపతి, పళ్ళ లక్ష్మి, జోగ ఆనంద్, జోగ స్వామి, కరణం మోహన్, కదూరి హేమలత, రేచెర్ల శిరీష, బోర రాజు, పిల్లల గోపమ్మ, కొండమ్మ, పళ్ళ కనకమహాలక్ష్మి, కనయ్యపేట అప్పలరాజు, చందకవీది రాజు, శ్రీదేవి, వాసు, దుర్గ దేవి, పడాల శ్రీను, కొండ్రు శ్రీను, బండి అప్పలరాజు, మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎటపాకలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం.



**సీ కే న్యూస్ ఎటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 29,**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఎటపాక పంచాయతీలో తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సీనియర్ నాయకులు పాటి చలపతి గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు పాటి చలపతిరావు జిల్లా తెలుగు యువత నాయకులు పాటి. సంపత్ కుమార్ ఐ టి డి పి మండల ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో 4 దశాబ్దాల కిందట నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఆవిర్భవించారు.. పార్టీ పెట్టిన 9నెలలకే అధికారాన్ని స్థాపించి చరిత్ర సృష్టించారు.. ఎన్నో పథకాలను తీసుకొచ్చారు.. మహిళలకు అండగా నిలిచారు.. పేదలకు 2 రూపాయలకే కిలో బియ్యాన్ని అందించారు . .అంతే కాకుండా గవర్నమెంట్ బడులలో తిండి వసతిని కల్పించారు.. మద్యపానాన్ని నిషేధించారు.. అంతే కాకుండా తెలుగోడి సత్తా ఏంటో దేశానికి వెన్ను చాటాడు.. ఢిల్లీ అధిష్టానాన్ని సైతం వణుకుపుట్టించేలా చేశాడు.. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగోడి ఆత్మ గౌరవానికి ప్రతీక.. మధ్యలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాడు.. అయినా సరే పట్టు వదల కుండా కృషి చేసి మళ్ళీ పార్టీ ని అధికారంలోకి తీసుకొచ్చారు.. ఈ సారి ప్రజలకి మరింత దగ్గర అయ్యారు.. కష్టం వచ్చిన ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచే వారు ..ప్రజలకి రామ రాజ్య పాలనను అందించారు.. అందరి గుండెల్లో సిరస్థాయిగా నిలిచిపోయారు.. తెలుగు ప్రజందరు దేవుడిలా ఆరాధించారు .. ఆ రోజుల్లో ఆయన ఫోటో లేని ఇల్లు ఉండేది కాదు.. అంతలా ఆరాధించారు .. ఆయన అకాల మరణం తర్వాత అల్లుడైన చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు చేపట్టారు.. మామకు తగ్గ పాలనను ప్రజలకు అందించారు.. అంతే కాకుండా అభివృద్ధి అంటే ఏంటో ఆయన ప్రభుత్వంలో చూసాము.. ఇంకా ఎన్నో అభివృద్ధి పథకాలను తీసుకొచ్చారు.. రైతులకు అండగా నిలిచారు.. నిరుద్యోగుల పాలిట దేవుడిలా మారారు.. ప్రజలు మంచి పాలన అందచేశారు..అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సరిహద్దు వెంకన్న , బానోత్ సక్రం, భానోత్ అశోక్, వార్డ్ మెంబర్ అలవాల వెంకటరావు, దాడి చిన్న సూరయ్య, తంగేళ్లపల్లి పుల్లయ్య చారి, కొమ్మరోజు కొండబాబు, దాడి రామకృష్ణ, దాడి శ్రీనివాసరావు, సగ్గుర్తి శంకరం, దాడి ప్రకాష్ రావు, పరివి నాగేశ్వరావు,పాలడుగు నవీను, గుమ్మడి నరసింహారావు,కొర్రపాటి సాయి, కోతుర్తి గోపాలకృష్ణ, కొత్తుర్తి కోటయ్య, కోతుర్తి శ్రీకాంత్, కోతూర్తి సత్యనారాయణ, దుద్దుకూరి వీరబాబు, ఆనుగోజు అశోక్, సద్దెనపు సత్యనారాయణ, మాదంపురపు శేఖర్, చిర్రా వెంకటేశ్వర్లు, మల్లారపు సత్యనారాయణ, రాసాల మధు, సిరా ఎంకన్న, సిర్ర గంగరాజు, ఇలా సాగరపు నరేష్, చిక్కాల సత్య చింతకాయల వెంకటేశ్వర్లు, కేదారపు సత్యనారాయణ, చింతకాయల సత్యనారాయన, సద్దెనపు వెంకటేశ్వర్లు,, సిలువేరు శీను, సిలివేరి సత్యనారాయణ, జట్ల,నాగేశ్వరావు, సద్దెనప శివ, గుమ్మడి సాయికిరణ్, రెడ్డి బోయిన సాయిబాబా, లంకె పల్లి సత్యం, వలపర్ల మహేష్, వలపర్ల రాజేష్ వలపర్ల సత్తిబాబు , వలపర్ల సురేష్, పెరమళ్ళ నాగయ్య, లకమల వెంకటేశ్వర్లు, మాచర్ల సురేష్, డేగల వెంకటేశ్వర్లు డేగల సత్యనారాయణ, నక్కా కృష్ణార్జునరావ్, దాసరి పూర్ణ, తంబాల వెంకటకృష్ణ, సూది పాక నాగరాజు , డేగల వీరరాఘవులు,, ఉమ్మినేని సతీష్, తేజావత్ లక్ష్మణ్, బానోత్ అశోక్, అజ్మీర హరీష్ అజ్మీరా అనిల్ అజ్మీరా కోటి నాయక్, అజ్మీర శ్రీధర్, గుగులోత్ కోటయ్య, గూగులోత్ చందర్, గూగుల్ చరణ్ రావు, బానోత్ రాజేష్, ఇస్లావత్ వీరన్న, బానోత్ సేట్యా, బాణోత్ కిషన్, జాటోత్ చరణ్, గుండి సీతారాములు, గుండి రమేష్, గుండి పవన్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలోనే నన్ను డిక్టేట్ చేయగల వ్యక్తి కృష్ణమూర్తి ఒక్కరే..







**ఆలాంటి వ్యక్తులు ఉండబట్టే నేను ఈ స్థాయికి వచ్చా..**

**కృష్ణమూర్తి విగ్రహావిష్కరణ సభలో మంత్రి తుమ్మల వ్యాఖ్యలు..**

**తల్లాడ, మార్చి 29 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

రాష్ట్రంలో కానీ జిల్లాలో కానీ నన్నెవరైనా దబాయించి డిక్టేట్ చేయగల వ్యక్తి కృష్ణమూర్తి ఒక్కరేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం రాత్రి ఖమ్మం జిల్లా తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుత్తా వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో కృష్ణమూర్తి లాంటి వ్యక్తులు ఉండబట్టే అనేక ఆటుపోట్లను ఎదుర్కొని ఈ స్థాయిలో ఉన్నానని గుర్తు చేశారు. కృష్ణమూర్తి మాట, మంచితనం మనందరికీ తెలుసని, ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన కుమారులకు నేను అండగా ఉంటానని, వారు మీ అందరికీ అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం, కొండ బాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, చైర్మన్ పొట్ల నాగేశ్వరావు, జక్కంపూడి కుమారులు జక్కంపూడి కిషోర్, రాము, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బటర్ ఫ్లై స్పెషల్ వింగ్స్ సేవలు అమోఘం..





**ఘనంగా 2వ వార్షికోత్సవ వేడుకలు**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** బటర్ ఫ్లై స్పెషల్ వింగ్స్ సేవలు అమోఘమని ఆటిజమ్ బారీన పడ్డ చిన్నారులను వారు తీర్చిదిద్దుతున్న తీరు అభినందనీయమని ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అన్నారు. బటర్ ఫ్లై స్పెషల్ వింగ్స్ 2వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం స్థానిక రాధా రాణి రెసిడెన్సి లో జరిగిన కార్యక్రమానికి డాక్టర్ ప్రదీప్ ముఖ్యఅతిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆటిజమ్,ఏ డి హెచ్ డీ మరియు డౌన్స్ సింద్రోమ్ బారీన పడ్డ చిన్నారులను ప్రారంభ దశలోనే గుర్తించకపోతే సమస్యాత్మకంగా మారతాయన్నారు. అలాంటి చిన్నారులను మామూలు పిల్లల్లా మార్చేందుకు బటర్ ఫ్లై స్పెషల్ వింగ్స్ చేస్తున్న సేవలను అభినందించారు.

బటర్ ఫ్లై స్పెషల్ వింగ్స్ ఫౌండర్ %ꣳ% మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆకుల లక్ష్మి మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలో రెండు బ్రాంచ్ లు పనిచేస్తున్నాయని తెలిపారు. ఆటిజమ్, ఏ డి హెచ్ డీ, డౌన్స్ సింద్రోమ్ బారీన పడ్డ చిన్నారులను మామూలు మనుష్యులను చేయడమే తమ సంస్థ లక్ష్యమని, ఆ దిశగా ఎంతో కష్టనష్టాలకోర్చి పనిచేస్తున్నామని తెలిపారు. వారిలోని సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహించడం వల్ల వారు త్వరగా కోలుకుంటున్నారని అందుకు ప్రోత్సహిస్తున్న సిబ్బందిని, తల్లిదండ్రులను అభినందించారు.

అనంతరం ఆటిజమ్,ఏ డి హెచ్ డీ, డౌన్స్ సింద్రోమ్ బారీన పడ్డ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో డాక్టర్ ప్రణహిత్, డాక్టర్ పూర్ణచందర్, బి భాను ప్రకాష్, డాక్టర్ ప్రణహిత్, బి సుకృతి, పి. విజయ శ్రీ తదితరులు పాల్గొన్నారు.